


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక   PEN POWER TELUGU DAILY   ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11  సంచిక :136  పేజీలు : 12  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ )  ప్రచురణ : కాకినాడ  ఆదివారం 19 జనవరి 2025  వెల : 5/-రూ॥
VOLUME : 11  ISSUE :136  PAGES : 12  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : KAKINADA  SAT 19 JANUARY 2025  PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కల్యాణ్...





- నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం పరిశీలన
- 35 మంది పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇవాళ గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు గ్రామంలో 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కల్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఈ క్రమంలో నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఇక, పవన్ కల్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కల్యాణ్ కు చూపారు.

వివరాలు 2లో..

## నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలి...

### చంద్రబాబుకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడి విజ్ఞప్తి

- ఎన్టీఆర్ వర్ధంతి
- మైదుకూరులో జరిగిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరు
- పార్టీకి, యువతకు భరోసా ఇవ్వాలంటే లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న శ్రీనివాసరెడ్డి



**పెన్ పవర్ డెస్క్:**విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకు డు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి. వైఎస్సార్ జిల్లా మైదుకూరులో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా హాజరు

వివరాలు 2లో..

## స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి... ఇక చేయాల్సింది ఇదే!

- విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ
- కేంద్రం ప్రకటన పట్ల ఏపీలో సర్వత్రా హర్షం
- ప్రధాని మోదీకి ధన్యవాదాలు అంటూ లక్ష్మీనారాయణ ట్వీట్



**పెన్ పవర్ డెస్క్:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించడం పట్ల సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11, 440 కోట్లతో ఉద్దీపన ప్యాకేజీ

వివరాలు 2లో..

## కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు.. సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు!



- యావత్ దేశాన్ని కలిచివేసిన ట్రైనీ వైద్యురాలి హత్యాచార ఘటన
- నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన సీల్దా కోర్టు
- సోమవారం నాడు దోషికి శిక్షను ఖరారు చేయనున్న న్యాయస్థానం
- గతేడాది ఆగస్టు 9న జరిగిన ఈ దారుణ ఘటన

**పెన్ పవర్ డెస్క్:**యావత్ దేశాన్ని కలిచివేసిన కోల్‌కతా ట్రైనీ వైద్యురాలు హత్యాచార ఘటన కేసులో స్థానిక సీల్దా కోర్టు ఈరోజు తీర్పును వెల్లడించింది. నిందితుడు

వివరాలు 2లో..

## నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం

- ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారన్న అచ్చెన్న
- ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దని కితాబు
- టీడీపీ తన ప్రాణం అని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**సామాన్య కుటుంబంలో పుట్టిన ఎన్టీఆర్ అంచెలంచెలుగా ఎదిగారని అచ్చెన్నాయుడు అన్నారు. సినీ రంగంలో మకుటం లేని మహారాజుగా ఎదిగారని చెప్పారు. టీడీపీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చారని... బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను తొలగించింది ఎన్టీఆర్ అని అచ్చెన్న తెలిపారు.

వివరాలు 2లో..



## ఇప్పటి వరకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారు



- ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారన్న భువనేశ్వరి
- ఎన్టీఆన్ సేవలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు చేశామని వెల్లడి
- ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్లో ఉచిత విద్య, వసతి అందిస్తున్నామన్న భువనేశ్వరి

**పెన్ పవర్ డెస్క్:**ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని నారా భువనే శ్వరి చెప్పారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహా నటుడు ఎన్టీఆర్ అని అన్నారు. రాజకీయరంగంలో ఆయన చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఎన్టీఆర్ సేవలను ముందుకు

వివరాలు 2లో..

## ఏడు నెలల్లో ఏపీ ప్రభుత్వం రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది



- ఏపీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్న జీవీఎల్
- కూటమి ప్రభుత్వంతో ఏపీకి మంచి రోజులు వచ్చాయని వ్యాఖ్య
- వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శ

వివరాలు 2లో..

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదు

- త్వరలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటామన్న కిషన్ రెడ్డి
- మండల కమిటీల్లో సగం అధ్యక్ష బాధ్యతలు బీసీలకే ఇచ్చామని వెల్లడి
- ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదని చెప్పారు. హైదరాబాద

వివరాలు 2లో..

## హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై లోకేశ్ అసంతృప్తి.. సొంత నిధులతో మరమ్మతులు

- ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళి
- ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులూడిపోవడం, లైట్లు విరిగిపోవడం గుర్తించిన ఏపీ మంత్రి
- సొంత నిధులతో త్వరగా మరమ్మతులు ప్రారంభించాలని తన సిబ్బందికి ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా తన తాతకు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. అక్కడకు వచ్చిన లోకేశ్ ఘాట్ పరిస్థితులు చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. సొంత నిధులతో మరమ్మతులు చేపట్టాలని తన సిబ్బందిని ఆదేశించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద గోడలు, పైకప్పు పెచ్చులూడిపోవడం, గార్డెన్‌లో ఏర్పాటు

వివరాలు 2లో..

## తృటిలో చావు నుంచి తప్పించుకుని... ఇండియాకు చేరుకున్నాం



- ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న హసీనా
- తనపై కూడా హత్యాయత్నం జరిగిందని వెల్లడి
- 20 నుంచి 25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పించుకున్నామన్న హసీనా

**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్ లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో షేక్ హసీనా ఆ దేశ ప్రధాని పదవిని కోల్పోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్ లో ఆశ్రయం పొందుతున్నారు. తాజాగా ఆమె కీలక విషయాలను వెల్లడించారు. గత ఏడాది ఆగస్ట్ లో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయని... ఆ ఘటనల్లో 600 మందికి పైగా మరణించారని హసీనా చెప్పారు. తనపై కూడా హత్యాయత్నం జరిగిందని... తాను, తన సోదరి రెహానా 20 నుంచి 25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పించుకున్నామని తెలిపారు. మృత్యువు నుంచి తప్పించుకుని భారత్ కు చేరుకున్నామని చెప్పారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో ఆడియో సందేశంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..

## వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగింది

- ప్లాంట్ ప్రైవేటీకరణను తొలి నుంచి వైసీపీ వ్యతిరేకించిందన్న అమర్ నాథ్
- కేంద్రం ఇచ్చిన ప్యాకేజీ అప్పులకే సరిపోతుందని వ్యాఖ్య
- ప్లాంట్ కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్

వివరాలు 2లో..



## రేషన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్న మంత్రి
- కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాకుంటే ఆందోళన వద్దన్న మంత్రి
- అర్హులైన వారు గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:** రేషన్ కార్డుల జారీ అంశంపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, రాష్ట్రంలోని అర్హులందరికీ కార్డులు ఇచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కులగణన, సామాజిక,



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# డీ టెన్షన్ విధానంపై చర్చ

మానవ వనరుల నిర్మాణానికి విద్య అత్యంత కీలకమైనది. అందరికీ నాణ్యమైన విద్య అందించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో విద్యాహక్కు చట్టం 2009ను తీసుకురావడం జరిగింది. దేశంలోని 16 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇప్పటికే డిటెన్షన్ విధానం అమల్లో ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం నో డిటెన్షన్ విధానం కొనసాగుతున్నది. కొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు. 2009 నాటి విద్యాహక్కు చట్టం ప్రకారం 1–8వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమల్లో ఉంటుంది. దీని ప్రకారం పరీక్షల్లో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా పై తరగతులకు ప్రమోట్ చేస్తారు. నో డిటెన్షన్ విధానం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరిగింది. డ్రాపౌట్ రేటు తగ్గి, ఉన్నత పాఠశాల స్థాయికి వచ్చే విద్యార్థినుల సంఖ్య పెరిగింది. పిల్లల్లో పరీక్షల పట్ల భయం పోయింది. కానీ, విద్యార్థులు వివిధ తరగతులకు తగ్గట్టుగా సామర్థ్యం సాధించడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్), అసెర్ నివేదికలు తేల్చిచెబుతున్నాయి. అంతేకాదు, విద్యార్థుల్లో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన.నూతన విధానం ప్రకారం 5వ, 8వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో కచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించనివారికి రెండు నెలల పాటు శిక్షణ ఇచ్చి మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. కానీ, 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినిని బడిలో నుంచి తొలగించకూడదని గెజిట్‌లో కేంద్రప్రభుత్వం పేర్కొన్నది. అయితే, డిటెన్షన్ విధానం తిరోగమన చర్య అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ప్రాథమిక విద్యకూ దూరమయ్యే అవకాశం ఉన్నదని వారు విమర్శిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశముంది. ఫెయిలైన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం లేకపోలేదు. మళ్లీ అదే తరగతి చదవాల్సిరావడం వారిలో నిరాసక్తతను పెంచుతుంది. తద్వారా బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉన్నది. ఈ చట్టం ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాలు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించడం జరుగుతున్నది. విద్యను సార్వత్రికం చేయడంలో ఈ చట్టం విజయవంతమైందని చెప్పవచ్చు. నేడు మెజారిటీ విద్యార్థులకు విద్య అందుబాటులోకి వచ్చినప్పటికీ నాణ్యతా ప్రమాణాలు లోపిస్తున్నాయని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి.ఈ విషయాన్ని అసర్ సర్వే, నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలు ధ్రువీకరిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యా నాణ్యతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వాస్తవంగా మొదట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 16 ప్రకారం నో- డిటెన్షన్ విధానం ఉండేది.ఈ సెక్షన్ రెండు కీలకమైన నిబంధనలను నిర్దేశిస్తుంది. మొదటిది, ప్రాథమిక విద్యను పొందుతున్న ఏ పిల్లవాడినీ పాఠశాలనుంచి బహిష్కరించకూడదు. రెండవది, ఏ తరగతిలోనూ పిల్లలను నిలుపుదల చేయకూడదు. అనగా 8వ తరగతి వరకు విద్యార్థులను నిర్బంధించకుండా పైతరగతులకు అనుమతించాలి. పిల్లలు ప్రతి తరగతిలో ఫెయిల్ అవుతానేమో అనే భయంలేకుండా కనీస అభ్యసనస్థాయి పొందేలా చేయడం, తద్వారా డ్రాపౌట్ రేటును తగ్గించడం సెక్షన్ 16 ప్రధాన ఉద్దేశం. సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం, డ్రాపౌట్లను తగ్గించడం కోసం నో –డిటెన్షన్ విధానం ఒక సదుద్దేశంతో తీసుకురావడం జరిగింది. అయితే, దీని అమలు తీరు పలు విమర్శలను ఎదుర్కొంది. ఈ విధానం పిల్లల–స్నేహపూర్వక విద్యా వ్యవస్థను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ విద్య నాణ్యత, జవాబుదారీతనంపై ప్రభావం చూపింది. ప్రాథమిక విద్యపై ఇటీవల కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 5, 8 తరగతులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసింది. ఈ రెండు తరగతులకు చెందిన విద్యార్థులపై తరగతులకు వెళ్లేందుకు తప్పనిసరిగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు పాసైనా, ఫెయిలైనా హాజరు శాతంతో విద్యాహక్కు చట్టం ప్రకారం పైతరగతులకు పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం విద్యార్థి ఫెయిలైతే మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. పరీక్షల ఫలితాలు వెలువడే తేదీకి రెండు నెలల్లోపే మళ్ళీ పరీక్షపెడతారు.ఒకవేళ అందులోనూ ఫెయిలైతే వారు 5, 8 తరగతులను మళ్లీ చదవాల్సి ఉంటుంది. ఫెయిలైన విద్యార్థుల జాబితాను ప్రధానోపాధ్యాయులు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రాథమికోన్నత విద్య పూర్తయ్యేవరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది.మరోవైపు కేంద్రం నిర్ణయించినట్లు 5, 8 తరగతుల్లో డిటెన్షన్ విధానం అమలు చేస్తే ప్రభుత్వ విద్యా సంస్థల్లో డ్రాపౌట్లు పెరుగుతాయని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రాథమిక విద్య రాష్ట్ర జాబితాలోని అంశమైనందున ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని దాదాపు 3 వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక పాఠశాలలకు ఇది వర్తిస్తుంది.ఇప్పటికే ఢిల్లీ సహా 16 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేశాయి. డిటెన్షన్ విధానం తెలంగాణలో అమలుపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్రంలో ఇటీవల విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం విద్యా కమిషన్ నియమించినది. ఇది విద్యా వ్యవస్థలో నాణ్యత, మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేస్తోంది. ప్రస్తుతం 9వ తరగతి వరకు నో డిటెన్షన్ విధానం అమలవుతోంది.పరీక్షల్లో పాసైనా.. కాకున్నా పై తరగతులకు పంపిస్తున్నారు. కేంద్రం నూతన విద్యా విధానం 2020 తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు నూతన విద్యావిధానం అమలు దిశగా ముందుకుపోతున్నాయి. ఈ విధానంలో కూడా లోపాలు ఉన్నాయని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో పాఠశాల విద్యలో కీలక మార్పులు చేయాల్సిన అవసరమైతే ఉంది. విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం, నో డిటెన్షన్ విధానంపై విద్యాహక్కు చట్టంలో చేసిన సవరణలు సమీక్షించాలి. ప్రాథమిక స్థాయిలో నో డిటెన్షన్ విధానం రద్దువలన విద్యార్థుల్లో ఒత్తిడి పెరుగుతుంది. కావున, దీనిపై పునఃసమీక్షించి 8వ తరగతి నుంచి అమలుచేస్తే బాగుంటుంది

# చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన పవన్ కల్యాణ్...

- మొదటి పేజి తరువాయి

తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్లు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కల్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం

విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. అంతేకాదు, ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను పవన్ కల్యాణ్

త్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు.

# ఏడు నెలల్లో ఏపీ ప్రభుత్వం రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ అభివృద్ధికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోందని... రాష్ట్రం అన్ని విధాలా పురోగమిస్తోందని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11,440 కోట్ల ప్యాకేజీని ప్రధాని మోదీ ఇచ్చారని జీవీఎల్ అన్నారు. విశాఖ రైల్వే జోన్ కార్యరూపం దాల్చిందని చెప్పారు. అమరావతి అభివృద్ధికి రూ. 15 వేల కోట్ల బడ్జెట్ ను కేంద్రం ఇచ్చిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకు అక్టోబర్ నెలలో అడ్వాన్స్ గా రూ. 2,800 కోట్లు ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్ట్ కు ఇటీవల మోదీ శంకుస్థాపన చేశారని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశాన్ని తాను పార్లమెంట్ లో లేవనెత్తానని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వంతో ఏపీకి మంచి రోజులు వచ్చాయని జీవీఎల్ అన్నారు. గత ఏడు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం

రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించిందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. సంక్రాంతి వేడుకలు ఘనంగా జరగడం సంతోషాన్ని కలిగించిందని చెప్పారు.

ఇక, సైబర్ నేరాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు ఇంటర్నేషనల్ మాఫియాలా తయారయ్యారని చెప్పారు.

# వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ ఆగింది

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తొలి నుంచి కూడా తమ అధినేత జగన్ వ్యతిరేకమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైసీపీ అండగా నిలబడిందని తెలిపారు.

అప్పులు కూడా తీర్చలేని పరిస్థితిలో స్టీల్ ప్లాంట్ ఉందని అమర్ నాథ్ చెప్పారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ అప్పులకే సరిపోతుందని చెప్పారు.

వైజాగ్ సభలో మోదీ ప్యాకేజీని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ప్యాకేజీ వెనుక మతలబు ఏమిటని అడిగారు. స్టీల్ ప్లాంట్ కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత గనులను కేటాయించాలని అన్నారు. ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార కేసు.. సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన కోర్టు!

- మొదటి పేజి తరువాయి

సంజయ్ రాయ్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య కేసులో భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల కింద సీల్దాలోని అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు రాయ్‌ను దోషిగా తేల్చింది.ఇక విచారణ సమయంలో నిందితుడు తన నేరాన్ని మొదట ఒప్పుకున్నప్పటికీ, ఆ తర్వాత తనను ఇరికించారని పేర్కొన్న విషయం తెలిసిందే. కాగా, నిందితులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును విచారించింది.

ఈ క్రమంలో ఈరోజు తీర్పు నేపథ్యంలో గట్టి భద్రత మధ్య రద్దీగా ఉండే కోర్టు గదికి నిందితుడు సంజయ్ రాయ్ ని తీసుకువచ్చారు. కాగా, కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ గతేడాది ఆగస్టు 9న దారుణ అత్యాచారం, హత్యకు గురైంది. ఈ దుశ్చర్యపై సీబీసీ దర్యాప్తు జరిపి అక్టోబర్ 7న ఛార్జిషీట్ వేసింది.

విచారణ అనంతరం, నేడు దోషిగా తేల్చిన జడ్జి అనిర్బన్ దాస్ సోమవారం శిక్షను ఖరారు చేయనున్నారు.

కాగా, నేడు తీర్పు వెలువరించిన వెంటనే మృతురాలి తండ్రి ఒక్కసారిగా కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయమూర్తిని ఉద్దేశించి వ్యాఖ్యానిస్తూ... న్యాయవ్యవస్థపై మేం పెట్టుకున్న నమ్మకాన్ని మీరు నిలబెట్టారంటూ తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు.

# స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి... ఇక చేయాల్సింది ఇదే!

- మొదటి పేజి తరువాయి

ప్రకటించినందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి శ్రీనివాసవర్మలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని... అదే సమయంలో విశాఖ ఉక్కును కాపాడేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు అభినందనీయమని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

"స్టీల్ ప్లాంట్ కు నిధులు వచ్చాయి. ఇక రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఎన్ఐఎల్–విశాఖ స్టీల్ ప్లాంట్) యాజమాన్యం, కార్యనిర్వాహక అధికారులు, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరిశ్రమ అభ్యున్నతికి కృషి చేయాలి. వృత్తిగత నిబద్ధతను చాటుతూ, ఉక్కు పరిశ్రమను పూర్తిస్థాయి సామర్థ్యంతో పరుగులు తీయించాలి. అయితే దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా... విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడం, లేదా, విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్రత్యేకంగా గనులు కేటాయించడం వల్లనే సత్ఫలితాలు వస్తాయి" అని లక్ష్మీనారాయణ వివరించారు.

# తృటిలో చావు నుంచి తప్పించుకుని... ఇండియాకు చేరుకున్నాం

- మొదటి పేజి తరువాయి

గతంలో కూడా తనపై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయని హసీనా తెలిపారు. 2000 ఏడాదిలో కోటలీపర బాంబు దాడి నుంచి బయటపడ్డానని... 2004లో మరోసారి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డానని చెప్పారు. 2000లో హర్కతుల్ జీహాద్ బంగ్లాదేశ్ కు చెందిన ఉగ్రవాదులు బాంబు పెట్టి హసీనాను హతమార్చాలని చూశారు. అయితే బాంబు నిర్వీర్య బృందాలు వాటిని తొలగించడంతో ఆమె ప్రాణాలతో బయటపడ్డారు. 2004 ఆగస్టులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో దాడి జరిగింది. ఇందులో 24 మంది మృతి చెందగా... 500 మంది గాయపడ్డారు. ఈ దాడిలో హసీనా కూడా గాయపడ్డారు.

# నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలి...

- మొదటి పేజి తరువాయి

కాగా.... ఆయన ముందుకు అనూహ్య ప్రతిపాదన వచ్చింది. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలంటూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి సీఎం చంద్రబాబుకు సభాముఖంగా విజ్ఞప్తి చేశారు.

"మాకొక కోరిక సార్! టీడీపీ ఆవిర్భవించిన 43 ఏళ్ల తర్వాత మూడో తరం నేతగా నారా లోకేశ్ గారు మన పార్టీలోకి వచ్చారు. భవిష్యత్తులో పార్టీకి భరోసా ఇవ్వాలన్నా, యువతకు భరోసా ఇవ్వాలన్నా నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేయాలని కోరుకుంటున్నాం సార్" అంటూ సీఎం చంద్రబాబును ఉద్దేశించి శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు.

# రేషన్ కార్డుల జారీ అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లను నమోదు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఎవరికైనా కార్డులు రాకుంటే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డు ఇస్తామన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదు

- మొదటి పేజి తరువాయి

లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు, కొత్త సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలిపారు. మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని... రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

# నా జీవితం టీడీపీ, చంద్రబాబుకు అంకితం

- మొదటి పేజి తరువాయి

మన దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచేనని చెప్పారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల ప్రకారం చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని చెప్పారు. తన ప్రాణం తెలుగుదేశం పార్టీ అని... టీడీపీకి, చంద్రబాబుకి తన జీవితం అంకితమని అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చెన్నాయుడు, అనిత, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఇప్పటి వరకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారు

- మొదటి పేజి తరువాయి

తీసుకెళ్లేందుకే ఎన్టీఆర్ ట్రస్టును ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్టు భవన్ లో ఆమె నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ ప్రతి వర్ధంతికి లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. మీరు ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు, మరొకరి జీవితంలో సంతోషాన్ని ఇస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ట్రస్టుకు 8.70 లక్షల మంది రక్తదానం చేశారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించామని చెప్పారు. హైదరాబాద్ చర్లపల్లిలోని ఎన్టీఆర్ ట్రస్టు స్కూల్లో ఉచిత విద్య, వసతి, భోజనం కల్పిస్తున్నామని తెలిపారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందిస్తున్నామని చెప్పారు. కరోనా, తుపాన్ల సమయంలో అనేక సేవలు అందించామని వెల్లడించారు.

# హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై లోకేశ్ అసంతృప్తి.. సొంత నిధులతో మరమ్మతులు

- మొదటి పేజి తరువాయి

చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఈ ఘాట్ మరమ్మతుల కోసం అవసరమైన అనుమతులు తీసుకొని సాధ్యమైనంత తొందరగా పనులు ప్రారంభించాలని లోకేశ్ నిర్ణయించారు.

సొంత నిధులతో ఈ పనులు చేయించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి పనులను వెంటనే ప్రారంభించాలని తన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలను ఎన్టీఆర్ ట్రస్ట్‌కు అప్పగించాలని తాము గతంలోనే తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## ఈ నెల 24 న మండపేట మునిసిపల్ ప్రత్యేక సమావేశం.



**మండపేట. పెన్ పవర్.జనవరి 18:**మండపేట మునిసిపల్ ప్రత్యేక సమావేశం ఈ నెల 24 శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలు వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మండపేట పురపాలక సంఘం కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశం లో మునిసిపల్ బడ్జెట్ కేటాయింపులు, ట్రాన్సఫర్ ఆఫ్ ఫండ్స్ రూల్స్ ప్రకారం సాధారణ, వివిధ గ్రాంట్ ల ప్రతిపాదనలు చేస్తామన్నారు. 2024-25 సవరించిన బడ్జెట్,2025-26 ఆదాయ వ్యయం అంచనాలు,ముసాయిదా బడ్జెట్ ప్రవేశ పెడతామని పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 1 నుండి డిస్పోజబుల్ నిషేధం: కలెక్టర్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జనవరి 18:**ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి డిస్పోజబుల్ గ్లాసులు, క్యారీ బ్యాగులు నిషేధం విధిస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. చిరు వ్యాపారులు లాభసాటి వ్యాపారంతో ఆరోగ్యవంతమైన ఆహారాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆమె కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత, కల్తీ లేని ఆహారంపై చిరు వ్యాపారులతో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుచి, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేందుకు చిరు వ్యాపారులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం నుండి ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం 12 నెలల పాటు ప్రతినెలా మూడో శనివారం పరిసరాలు పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధం, కల్తీ లేని ఆహార పదార్థాలు తదితర అంశాలపై కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పరిశుభ్రతపై ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎక్కువ కాలం జీవించాలన్న, ఆరోగ్యవంతం గా ఉండాలన్న నాణ్యమైన ఆహారాన్ని స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం ఆహార వంటకాల్లో ప్రత్యేక స్థానం ఉందని, ప్రస్తుత పాశ్చాత్య పోకడాలతో ఇంటి వంటలకు దూరంగా అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. చిరు వ్యాపారులు కల్తీ లేని నూనెలు, ఆహార పదార్థాలతో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత వస్తువుల్లో అందించాలని సూచించారు. కలుషిత ఆహారం వల్ల పిల్లలు, పెద్దలకు జీర్ణాశయ సమస్యలు, అవయవాలపై దుష్ప్రభావం, అవయవాల నిర్మాణంలో లోపం, పిల్లల ఎదుగుదల లోపం సృష్టిస్తున్నాయని దీనిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అనుమతించిన ఫుడ్ కలర్స్ మాత్రమే వినియోగించాలని, ప్లాస్టిక్ ను నిరోధించాలని, టీ హోటల్స్ లో గాజు గ్లాసులను మాత్రమే వినియోగించాలని సూచించారు. హోటల్స్, బళ్ళు పై విక్రయించే ఆహార పదార్థాల తనిఖీకి ఆర్డిఓ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 1 నుండి కమిటీ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.
తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కల్తీ ఆహార పదార్థాలు తీసుకోవడం కారణంగా కిడ్నీ, క్యాన్సర్ వంటి రోగాల బారిన పడి ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను పడుతున్నాయన్నారు. కల్తీ నూనె, టేస్టింగ్ సాల్ట్, ఫుడ్ కలర్స్, పాలల్లో కల్తీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని అన్నారు. టేస్టింగ్ సాల్ట్ నాలుగు సంవత్సరాలుగా తీసుకున్న ఒక వ్యక్తికి కిడ్నీ పోయిందని, టేస్టింగ్ సాల్ట్ ఎట్టి పరిస్థితుల్లో హోటల్స్, చిరు వ్యాపారులు ఆహార పదార్థాలను కల్పవద్దని విన్నవించారు. ఫుడ్ కలర్స్ కారణంగా క్యాన్సర్ బారిన పడుతున్నారని, ఆహార పదార్థాలు ధరలు పెంచి నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే హోటల్స్, చిరు వ్యాపారులు అందించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిన సామాజిక బాధ్యత మీపై ఉందని నిరంతరం గుర్తుంచుకోవాలని కోరారు. నిల్వపెట్టిన పదార్థాలను, మాంసాలను ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదని సూచించారు. గిట్టుబాటు కాకపోతే ధరలను పెంచి ఆహార పదార్థాలు అమ్మకాలు చేపట్టడానికి నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.రఘు, తహసిల్దారులు సునీల్ కుమార్, వై.శ్రీనివాస్, చిరు వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయండి



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 18:**సీతానగరం మండలంలో రఘుదేవపురం నుండి పురుషోత్తపట్నం వరకు గుంతల మయంగా అధ్వానంగాతయారైన ప్రధాన రహదారికి ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు, ఈ రహదారికి ప్యాచ్ వర్క్ పనులు చెయ్యకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, సుమారు రఘదేవపురం నుంచి పురుషోత్తపట్నం 15 కిలోమీటర్లకు పైగా రహదారి ఉంది. ఐదు సంవత్సరాలుగా ఈ రహదారిలో గుంతలు ఏర్పడి వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర అసౌకర్యంగా మారింది. నూతన కూటమి ప్రభుత్వం సంక్రాంతి పండుగలోపు రోడ్లపై గుంతలు పూర్తివేసి ప్యాచ్ వర్క్ చేస్తామని. తెలపడంతో ఈ 15 కిలోమీటర్ల మార్గం గుంతలు లేకుండా మంచి రోడ్డుగా తయారుఅవుతుందని వాహనదారులు ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూశారు. సంక్రాంతికి వచ్చిన బంధువులు కుటుంబ సభ్యులు ఈ గుంతలరోడ్లు పై ఇండ్లకుచేరుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. రోడ్లపై ద్విచక్ర వాహనదారులు రోడ్లు పై పడుతూ గాయాల పాలవుతున్న సందర్భాలు చోటుచేసుకున్నాయి,రోడ్డుబాగుపడుతుందని ఆశించిన ఈ ప్రాంతప్రజలుకు వాహనదారులకు నిరాశే మిగిలింది, ఇకనైనా గుంతల ఉన్న ప్రాంతాలలో
రోడ్డు మరమ్మత్తులు
చేసివాహనదారులు ప్రయాణించే విధంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు,

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.



**మండపేట. పెన్ పవర్.జనవరి 18:**పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండపేట పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిడిపి, వైసీపీ కౌన్సిలర్స్ కార్యాలయ సిబ్బంది వార్డ్ కార్యదర్శులు, మెప్మా సి. ఎం.ఎం, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మండపేట లో ఆధార్ ప్రత్యేక క్యాంప్.



**మండపేట. పెన్ పవర్.జనవరి 18:**
ఆధార్ ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు.

మండపేట పురపాలక సంఘ పరిధిలో 21, నుండి 24బీవ తేదీ వరకు , 27 నుండి 30 వ తేదీన వరకు ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రజలందరూ ఈ ఆధార్ క్యాంపు లో “0-6” వయసు వారికి బాల అధార్ .6.సంవత్సరాల వయసు దాటిన వారికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీసులను సద్వినియోగం చేసుకావాలని కోరారు. 21,22 తేదీలో న్యూ కాలని శ్రీ ప్రకాశం మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో ఆధార్ ప్రత్యేక క్యాంప్ నిర్వహిస్తామన్నారు. 23,24 తేదీల్లో రావులపేట జనార్ధన మున్సిపల్ స్కూల్ అంగన్వాడీ సెంటర్ లో క్యాంప్ నిర్వహిస్తామన్నారు. 27,28 తేదీల్లో సత్యశ్రీ రోడ్ ఎస్ ఎస్ వి వి మున్సిపల్ హైస్కూల్ లో నిర్వహిస్తామన్నారు. 29,30 తేదీల్లో హరిజన పేట బాపూజీ స్కూల్ లో నిర్వహిస్తామన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రి నందు



వైద్య సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించిన డాక్టర్ తేజ

**కూనవరం, పెన్ పవర్,జనవరి 18.**మండలంలోని కోతుల గుట్ట నందు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న ముళ్ల పొదలను తొలగించడం తోపాటు ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కోతులగుట్ట ఆసుపత్రి వైద్యాధికారి సి తేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమని ఆసుపత్రి సిబ్బంది ప్రతి శనివారం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బంది కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు కూడా అస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆయన స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ బొజ్జి,వైద్య సిబ్బంది పలీనా,నరసమ్మ,సుజాత,రమేష్,శ్రీనివాస్ రెడ్డి తేజ,తుష్టి జోగారావు, సర్వేశ్వరరావు,సుబ్బారావు,రాజు, నాసుపల్లి వెంకన్న,సతీష్, తులసి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**పెంటపాడు/తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జనవరి 18:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం మండల కేంద్రమైన పెంటపాడులో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని సూచించారు. ప్రతీ నెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు,ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, బజార్లు తదితర ప్రదేశాల్లో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచాలని, స్వర్ణ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహనా ఉండాలని, ప్లాస్టిక్ రహిత జిల్లాను నిర్మించే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు.
వీధుల్లో చెత్తను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు నిచ్చారని తెలిపారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను ప్రారంభిస్తే, దానిని మన పిల్లలే ముందుకు తీసుకెళ్తార న్నారు. మన ఒంటిని, ఇంటిని, ఊరిని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి వచ్చి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పార వేయవద్దని, ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటి వద్ద నుండి ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు శాసనస భ్యులు ప్రకటించారు. తొలుత కలెక్టర్ నాగరాణి, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ స్వయంగా చెత్తను శుభ్రపరచడం జరిగింది. చివరిగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అందరితో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ బానో, డిపిఓ అరుణ శ్రీ, తహసిల్దార్ వై.శ్రీనివాస్, ఎంపీడీవో సిహెచ్ బాలాజీ వెంకట రమణ, సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, సెక్రటరీ జి. బాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి టిడిపి నాయకురాలు దాసరి కృష్ణవేణి, జె ఎస్ పి నాయకురాలు కసిరెడ్డి మధులత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి



జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 18 :**రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో సక్రమంగా నిర్వహించి స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.
స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం కాకినాడ వారి కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..డీఆర్వో జె.వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం పరిసరాలను శుభ్రపరిచారు. కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఉన్న పౌరసరఫరాలు, వికాస, వివేకానంద హాలు, డ్వామా కార్యాలయ ఆవరణంలో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్తను సేకరించి ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అందరితో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. “న్యూ ఇయర్-క్లీన్ స్టార్ట్” అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడ కలెక్టరేట్ ఆవరణంలోని పరిసరాలను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో కలిసి శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యులు చేసి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిని ద్వారా స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీవో పీ త్రినాథ్, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం దేవులా నాయక్, వికాస పీడీ కె.లచ్చారావు, జౌళి శాఖ ఏడీ పెద్దిరాజు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, వివిధ సెక్షన్ల సూపర్డెంట్లు, ఓ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి ఎం.ఉదయ భాస్కర్ రాజు ఇతర సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కొత్తపేట కోసం అందరూ నడుం బిగించాలి:ఎమ్మెల్యే బండారు






- కొత్తపేట లో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం
- నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లు

**కొత్తపేట, పెన్ పవర్, జనవరి18:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు.అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో సత్యానందరావు పాల్గొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.నేడు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారులు వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వాములు అవుతున్నారని వారితో పాటు ప్రజలంతా ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సత్యానందరావు పిలుపునిచ్చారు.

**నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లు**

12 నెలలకు సంబంధించి జనవరి నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నారు.అలాగే ఫిబ్రవరి నెలలో మూడవ శనివారం నాడు సోర్సు-రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ - ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్ తోను, మే లో నీరు-మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ అండ్ కమ్యునిటీ హైజిన్ థీమ్ తోను ,డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మనందరి సమష్టి కృషితో స్వచ్ఛ కొత్తపేట కోసం అందరూ నడుం బిగించాలని కోరారు.స్వచ్ఛ కొత్తపేట లక్ష్యం కోసం చేపట్టాల్సిన పనులు,చర్యలు కోసం కృషి చేస్తానని ఇందుకోసం అందరూ మద్దతు తెలపాలని సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్, కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ ,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రత్నగిరి పై భక్తుల రద్దీ





**అన్నవరం, పెన్ పవర్, జనవరి 18 :** పండుగ సెలవులు ముగుస్తున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం రత్నగిరిపై భక్తుల రద్దీ అధికమైంది. అన్నవరం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. తెల్లవారుజామున స్వామి అమ్మవార్లకు అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అధికారులు భక్తులకు సర్వదర్శనాలకు అనుమతించారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు దర్శన క్యూ లైన్లు వ్రత మండపాలు వద్ద రద్దీ కొనసాగింది. శనివారం కావడంతో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ పుష్ప మాలికలతో అందంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై ఆసీనులు గావించి స్వామివారి ప్రధానాలయం చుట్టూ మూడుసార్లు ప్రదక్షణ గావించారు. ఇందులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పునీతులయ్యారు.

సత్యదేవుని దర్శించుకున్న కాకినాడ డిఆర్ఓ వెంకట్రావు..

కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు కుటుంబ సమేతంగా అన్నవరం సత్యదేవుని సన్నిధికి శనివారం విచ్చేసారు. వీరికి దేవస్థానం ఈవో సుబ్బారావు పండితులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేతపండితులు డిఆర్ఓ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనములు అందించగా ఈవో స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఆలయ అధికారులు కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# వ్యక్తిగత శుభ్రతే.. సమాజ పరిశుభ్రత...

- స్వచ్ఛ దివస్ లో.. నల్లమిల్లి...






**,పెన్ పవర్,జనవరి 18 :**ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించిన నాడు సమాజం పరిశుభ్రంగా ఉంటుందని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోగలమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్... కార్యక్రమంలో భాగంగా అనపర్తి ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ

శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించుకోవాలంటే వ్యక్తిగత శుభ్రత సామాజిక శుభ్రత ల గురించి ప్రజలను చైతన్యవంతులు చేయాలని అప్పుడే బావి భారత ఆరోగ్య సమాజం ఏర్పడుతుందన్నారు. ఇది పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో ఎంతో అవసరమన్నారు. సమాజానికి శుభ్రత పరిశుభ్రతను అలవాటు చేస్తే అది బావి సమాజాలకు వారసత్వంగా వెళుతుందని ఆయన సూచించారు. ఈ స్వచ్ఛ దివస్ వంటి కార్యక్రమాలు చంద్రబాబు నాయుడు సమయంలో పచ్చదనం పరిశుభ్రత, పేరుతో ఎప్పుడు అమలు చేశారని దానిని తరువాత ప్రభుత్వాలు అమలు చేయటం మానివేసేయ్ అన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి పరిపాలన వచ్చిన తర్వాత ఈ ప్రోగ్రాం మళ్లీ జీవం పోసుకుందన్నారు. గ్రామపంచాయతీ వీధులలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కూటమి నేతలు చీపురులు పుచ్చుకుని వీధులను ఉడ్చారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛ దివస్ పై ప్రమాణం చేశారు. ఆయన వెంట ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, అనపర్తి సర్పంచ్ వార కుమారి, రామవరం గ్రామ సర్పంచ్ గిరడ గంగాభవాని, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు అన్న నందమూరి..



- వర్ధంతి సభలలో నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,జనవరి 18 :**తెలుగుజాతి పౌరుషాన్ని ఆత్మాభిమానాన్ని, దేశ సరిహద్దుల వరకు నినదించిన అన్న నందమూరి తారక రామారావు ని ఆయన మన మధ్యలో లేకపోయినా చిరస్మరణీయుడని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా అనపర్తి మండలం రామవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు ఒక కొత్త వరవడిని తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన రాజకీయ పార్టీ స్థాపించడంతో మూస రాజకీయాలకు చరమగీతం పాడి అన్ని సామాజిక వర్గాల లోని చదువుకున్న సమాజంపై అవగాహన కలిగిన వారికి టిక్కెట్లు ఇచ్చి ప్రజల చెంతకు పరిపాలన వెళ్లేటట్టు పాలన సాగించారన్నారు. రాజకీయాలు ఉన్నంతసేపు ఎన్టీ రామారావుని స్మరించుకోవాల్సిందేనని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం పొలమూరు, అనపర్తి గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనపర్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్లను



రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఆయన వెంట ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, రామవరం గ్రామ సర్పంచ్ గిరడ గంగాభవాని, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు





**ఎన్టీఆర్ చిరస్మరణీయుడు : ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్,బ్రెడ్ పంపిణీ**

**కొత్తపేట, పెన్ పవర్, జనవరి18:**తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఎన్టీఆర్ నాడు ఒక్కడై స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు కోటికి పైగా సభ్యత్వాలతో తెలుగుదేశం కుటుంబం ఏర్పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే సత్యానందరావు ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే ఒక సంచలనం అని పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే తెలుగు ప్రజలు మన్ననలు పొంది ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి సంచలనం సృష్టించి పాలనలో పెను మార్పులు తీసుకొచ్చారన్నారు.ఆనాటి భూస్వామ్య వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు.సామాన్యుడు రాజకీయాల్లోకి వచ్చాడంటే అది ఎన్టీఆర్ చలవే అని తెలిపారు.ప్రజలకు ఎన్టీఆర్ అందించిన సేవలు,నాటి పథకాలే నేడు ప్రజలకు అందుతున్న పథకాలని సత్యానందరావు కొనియాడారు.ఈసందర్భంగాకొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి తో కలిసి రోగులకు బ్రెడ్,ఫ్రూట్స్ పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు, రెడ్డి అనంత కుమారి కలసి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని సత్యానందరావు అభినందించారు.దాతలకు ఫ్రూట్స్, మేమెంటోలను అందజేశారు.అనంతరం కొత్తపేట పంచాయితీ ఆవరణలో వృద్ధులకు ఎమ్మెల్యే సత్యానందరావు,యువ నాయకులు బండారు సంజీవ్ దుపట్లను పంపిణీ చేశారు ,అన్నదాన కార్యక్రమాన్ని సత్యానందరావు ప్రారంభించి భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు,కరుటూరి నరసింహారావు,కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల పట్టాభి,ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు ,కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# అన్నవరంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 18 :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు అన్నవరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎన్టీఆర్ సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాది రాజాల చిట్టిబాబు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్టీఆర్ పార్టీ స్థాపించారని పేదల ప్రాథమిక అవసరాలు తీర్చడమే కర్తవ్యం గా పాలన సాగించారన్నారు. ముఖ్యంగా ఆడపడుచులకు తండ్రి ఆస్తిలో సమాన హక్కు కల్పించడంతోపాటు మహిళా సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్ కత్తిపూడి టిడిపి నాయకులు వెన్న ఈశ్వరుడు, బద్ది రామారావు, అన్నవరం టిడిపి నాయకులు బొమ్మిడి సత్తిబాబు, పలివెల సతీష్ ,మడ్డు వీరబాబు, మత్తల మరిడియ్య, కడుపు కట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈదరపల్లి లో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,18:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశములు మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అమలాపురం మండలం ఈదరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయము నందు శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారిని శాంత కుమారి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి బొజ్జి రాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.బాబ్జి రాజు, మండల విస్తరణ అధికారి మంగాదేవి మరియు మండల వైస్ ఎంపీపీ అడపా వెంకట సుబ్రహ్మణ్యం,పంచాయతీ ఉపసర్పంచ్ పోలిశెట్టి వీరబాబు,ఎంపీటీసీ అడపా సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి కోడూరి వెంకటేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 18:** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన దిడ్డి జగదీశ్వర్ రావు ఇటీవలే స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలిసిన జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట రామకుర్తి నరసింహం, దార్లంక మాణిక్యం, రామకుర్తి సాయి గణేష్, రామకుర్తి సత్యనారాయణ, రామకుర్తి నాగేశ్వరరావు, రామకుర్తి వెంకట్ రాజు, దిద్ది చిన్న శ్రీను, రాజనాల శ్రీను ఉన్నారు. అలాగే గోకవరం మండలం కామరాజుపేట గ్రామ జనసేన పార్టీ నాయకులు గుల్లంపూడి నాగేశ్వరరావు, మాతృమూర్తి గుల్లంపూడి నూకరాజు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు. గుల్లంపూడి వెంకటేశ్వరరావు, గుల్లంపూడి శేషారావు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

- జగ్గంపేట సీఐ వై ఆర్ కె




**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 18:** పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత అని జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ అన్నారు. ప్రతీ నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దీనిలో భాగంగా ఈ శనివారం గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిసరాలను జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా జగంపేట సీఐ వై ఆర్ కె మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొొట్ల కుటుంబాన్ని పరామర్శించిన వంటిపల్లి పాపారావు





**రావులపాలెం/కొత్తపేట, పెన్ పవర్, జనవరి18:** ఈతకోట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ స్వర్గీయ వెలుగొొట్ల భీమేశ్వరావు సతీమణి వెలుగొొట్ల పద్మావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈసందర్భంగా కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు శనివారం నాడు కొత్తసెంటర్లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,పద్మావతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు ,ఆమె కుమారులైన వెలుగొొట్ల సుబ్బారావు,వెలుగొొట్ల రామకృష్ణలను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు.

# జగ్గంపేటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 18:** జగ్గంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజన్ రాజు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో, మెయిన్ రోడ్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి వీధులను శుభ్రపరిచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రతినెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించాలని పరిసరాల పరిశుభ్రతకు నడుంబించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మన అందరి ఆరోగ్యం బాగుంటుందన్నారు. అనంతరం జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ రమేష్, సిడిపిఓ పూర్ణిమ, డ్వాక్రా యానిమేటర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 18:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, జగ్గంపేట సెంటర్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక జగ్గంపేట సెంటర్ వద్ద ఉన్న ఎన్.టి.ఆర్ విగ్రహం వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. అందరితోపాటు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూర్చుని భోజనం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అన్నారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అన్నారు. ముసలి వారికి, భర్త చనిపోయిన అక్క చెల్లెమ్మలకు పింఛను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కు శ్రీకారం



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 18 :** దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛదివస్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు పలువురు పేర్కొన్నారు. కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో కలిసి పలువురు ప్రజా ప్రతినిధులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ, సచివాలయ ఆవరణాల్లో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్తను సేకరించి ఆయా ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన సిబ్బంది, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతీ నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. "న్యూ ఇయర్ – క్లీన్ స్టార్ట్" అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ స్వచ్ఛ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యులు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిని ద్వారా స్వచ్ఛతపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మేడిది శ్రీనివాస్, ఏలేటి సుబ్బారావు, ఏలేటి సత్తిబాబు, అడపా గంగాధర్, చిక్కాల సాయిరాం, దిబ్బడి రాజబాబు, గరగ విజయ్ కుమార్, సుందరపల్లి వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 18 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు ఇరవై వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,00,920., అన్నదాన విరాళాల ద్వారా రూ. 87,090., కేశ ఖండన ద్వారా రూ. 5,800., తులాభారం ద్వారా రూ. 950., మొత్తం రూ. 2,94,760 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు ఎనిమిది వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మాజీ సభ్యురాలు బాపయమ్మ మృతి...



**అనపర్తి, పెన్ పవర్, జనవరి18:** అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రామవరం గ్రామ ఉపసర్పంచ్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తల్లి, గ్రామ 8వ వార్డు మాజీ సభ్యురాలు సబ్బెళ్ళ బాపయమ్మ (73) శుక్రవారం రాత్రి హృదయ సంబంధ వ్యాధితో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె మృతికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, వైయస్సార్సీపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి, మాజీ ఎంపిటిసి గోలుగూరి గోవింద రెడ్డి ఇతర గ్రామ ప్రముఖులు పరామర్శించారు.

## తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 18:** తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు వర్ధంతిని మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగు భాష, సినిమా, కళలు, రాజకీయాలు, సాహిత్య రంగాల వికాసానికి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని ఆయన ఆశయసాధన కోసం కృషి చేయాలని అన్నారు. నటుడిగా, ప్రజా నాయకుడిగా ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా చరిత్ర సృష్టించడంతో పాటు జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేశారని తెలిపారు. రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషి చేద్దామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేడిద శ్రీనివాస్, ఏలేటి సుబ్బారావు, ఏలేటి సత్తిబాబు, గుత్తుల శ్రీనివాస్, అడపా గంగాధర్, దిబ్బిడి రాజబాబు, చిక్కాల సాయిరాం, అల్లు రాజబాబు, గరగ విజయ్ కుమార్, సుందరపల్లి వసంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 18:** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయాలో 2025-2026 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా 37 కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగినట్లు నవోదయా విద్యాలయ ప్రిన్సిపాల్ కాటా రామకృష్ణయ్య తెలిపారు. ఈ పరీక్షల కోసం మొత్తం 8,971 మంది దరఖాస్తు చేసుకోగా 6499 మంది హాజరుకాగా, 2472 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చెప్పారు. అన్ని కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్

**ఎంపీడీవో వెంకటరామన్**

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 18:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఎంపీడీవో వెంకటరామన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మన కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంపీడీవో అన్నారు. ర్యాలి గ్రామంలోని జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె.ఎస్.ఆర్ .కృష్ణమాచార్యులు సచివాలయం సిబ్బంది పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు.అనంతరం గ్రామస్తులు పారిశుద్ధ్య కార్మికులతో పారిశుధ్య నిర్మూల కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం




నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి బోనం సాయిబాబు, గ్రామ సర్పంచ్ కొడమంచిలి లక్ష్మి,గ్రామ టీడీపీ,జన సేన నాయకులు,ప్రజలు , శానిటైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సారా తయారీ కేంద్రంగా పాములేరు నది



**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 18:**మండలంలోని వెలేరు గ్రామ శివారులోని పాములేరు నది,సారా తయారీ కేంద్రంగా మారుతుంది.సారా తయారీకి నీళ్లు అవసరం ఉన్నందున అందుబాటులో నీళ్లు ఉండటంతో పక్కనే పొదళ్లలో, ఇసుక తిన్నెలలో డ్రమ్ములు పాతిపెట్టి బెల్లం ఊట తయారు చేసి నాటు సారా తయారు చేస్తున్నారు.ఈ నది ప్రాంతంలో గత కొద్దిరోజులుగా ఎక్సైజ్ శాఖ వాళ్ళు పెద్దఎత్తున బెల్లపు ఊటను ధ్వంసం చేయటం తెలిసిందే. తాజాగా శనివారం కుక్కునూరు సిఐ రమేష్ బాబు తన సిబ్బందితో దాడి చేసి 600వందల లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేశారు.

## తాళ్ళూరులో పోలీసు గ్రామసభ



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 18:** గండేపల్లి మండలంలోని తాళ్ళూరు గ్రామంలో శనివారం జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సైబర్ నేరాలు, మోటారు సైకిల్, ఇంటి దొంగతనాల నివారణ, చీటింగ్ కేసులు, మహిళా రక్షక్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని ప్రజలు అవగాహనతో వాటిని నివారించవచ్చుని సూచించారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు, సిబ్బంది, గ్రామ పెద్దలు పి.వెంకటేశ్వరరావు, కొండ్రు అప్పలరాజు, ఒబిన్ని వెంకటరావు, పాలకుర్తి రాఘవరావు, మహిళా పోలీసు మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అవుడు కృష్ణని పరామర్శించిన జనసైనికులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 18:**గజ్జరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు అవుడు కృష్ణకి ఇటీవల ఓపెన్ సర్జరీ జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పరామర్శించడం జరిగింది. ఇదే సందర్భంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అవుడు కృష్ణను ఫోన్లో పరామర్శించారు. ఈ నేపథ్యంలో గంటా కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని అవుడు కృష్ణకి ధైర్యం చెప్పారు.

గజ్జరం ఉప సర్పంచ్ శేషు, జనసేన పార్టీ పలు గ్రామాల అధ్యక్షులు కాకర్ల సురేష్, దేవన సత్యనారాయణ, ఏసులంక తాతారావు, నామన చిన్న బూరయ్య, బరిగంటి శ్రీను, నాయకులు మేణ్ణి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవ,గోపాలస్వామి దర్శించుకున్న :: కాకినాడ కంజ్యూమర్ కోర్టు సీనియర్ జర్జి సి.హెచ్ సుశీ

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 18:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం లో వేయించియున్న 11వ శతాబ్ద నాటి ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయాన్ని శనివారం కాకినాడ కంజ్యూమర్ కోర్టు సీనియర్ జడ్జి సి.హెస్.సుశీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరిని ఆలయం మర్యాదలతో స్వాగతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ కార్యవాహణాధికారి బి.వెంకటరమణమూర్తి స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రం తో సత్కరించారు.



# పెద్దేవంలో ఎన్టీఆర్ వర్ధంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 18:**నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పెద్దేవం గ్రామంలో పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించటం జరగింది. అనంతరం వృద్ధులకు పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోడపాటి కాశీ, దొడ్డపనేని గాంధీ, నామన బుల్లిరాజు, జవ్వాది శ్రీను, బట్టు రామారావు, బట్టు సుబ్బారావు, బోడపాటి



సాయి కృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆర్థిక సహాయం



**-లుక్ జాన్సన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ**

**కూనవరం,పెన్ పవర్,జనవరి 18.**గుడ్ లైఫ్ మినిస్ట్రీస్ సహకారంతో మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో చైతన్య రూరల్ డెవలప్మె%శీ%ట్ సొసైటీ అధ్వర్యంలో హైదరాబాద్ వారు వరద బాధితులకు 160 కుటుంబాలు కి నిత్యావసరాలు సరుకులు పంపిణి చేసినారు.

గుడ్ లైఫ్ మినీస్ట్రిస్ ఫౌండర్ సహాకరం,చైతన్య రూరల్ డెవలప్మె%శీ%ట్ సొసైటీ వారు గత మూడేళ్లుగా వరద ముంపుకు గురైన ప్రాంతాలలో స్వచ్ఛందంగా ప్రజలకు సహాయం చేశారు.ఈ సందర్భంగా లుక్ జాన్సన్ మాట్లాడుతూ

ఉచిత వైద్య శిబిరాలు,కంటి పరీక్షలు చేసి ఉచిత కళ్లజోడ్లు అందించామని తెలిపారు. వరదలకు ఇల్లులు కోల్పోయిన

15 కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడం కోసం సిమెంట్ రేకులు సహాయం చేశామని,ఆర్థికంగా నిలబడడానికి 15 దుకాణాలకు ఆర్థిక సాయం అందించామని,నిరుద్యోగులైన యువతకు 3 కొత్త ఆటోల కు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. శారీరక వికలాంగులైన ఇరువురికి సైకిల్,తోపుడు బండ్లు,800 కుటుంబాల కి నిత్యావసరాలు,గిన్నెలు, దుపట్లు,లైట్ వెయిట్ మంచాలు,బరకాలు,25 కిలోల బియ్యం,ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జి ఎల్ ఎం ఫౌండర్ ప్రెసిడెంట్ సంగుంటి, ప్రభాకర్,పాస్టర్ ఎన్ ప్రేమ్ సాగర్,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కి పాలాభిషేకం చేసిన టీడీపీ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర

**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 18:**తెలుగుదేశం పార్టీ అన్నా, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అన్నా అన్నదేవరపేట గ్రామంలో వీరాభిమాని అనగా టీడీపీ యువ నాయకులు కాకర్ల సత్యేంద్ర గుర్తుకొస్తారు. పార్టీ అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తూ, పార్టీ తరపున పలు సేవా కార్యక్రమాలు అన్నదేవరపేట గ్రామంలోనే కాకుండా పలు ప్రాంతాల్లో సత్యేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కాకర్ల సత్యేంద్ర ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, నివాళులర్పించి తన అభిమానాన్ని చాటుకున్నారు.



## ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన మండల టిడిపి



**గోకవరం పెన్ పవర్ జనవరి 18 :** మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29 వవర్ధంతిని మండలంలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.గోకవరంలోని దేవీచౌక్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం నాయకులు గునిపే భరత్,మచ్చా మోహన్,ఆచంట రాజు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అచ్యుతాపురం గ్రామంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో కొత్తపల్లి సత్యనారాయణ, పిట్టా అరుణ్ ఇతర నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు పార్టీ పెట్టిన తొమ్మిది నెలలకే ఎన్టీఆర్ కు పట్టంకట్టారని, బడుగు బలహీన వర్గాలకు వెన్నుముక, పేదలకు కూడు గూడు గుడ్డ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రజానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.తెలుగుదేశం పార్టీలో పనిచేయడం మాకు గర్వకారణమని నాయకులు అన్నారు.

## జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకున్న భక్తులు

- స్వామివారి అన్నదాన పథకానికి విరాళాల సమర్పించిన భక్తులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 18:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసి యున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాల స్వామి వారి దేవస్థానంలో శని వారం భక్తులు అత్యధికంగా స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ సన్నిధి లో విష్ణు లలితా మణిద్వీప పారాయణ గ్రూపు, ర్యాలి వారిచే లలితా, విష్ణు సహస్రనామ మణిద్వీప పారాయణ జరుగుచున్నవి.

విజయనగరం నికి చెందిన పేరిశెట్టి సునీల్ గిరీష సత్య సాయి దంపతులు వారి కుమార్తె చిరంజీవి దియా చిన్మయి పేరున ర్యాలి 5,116రూ,పాయకరావుపేట కు చెందిన గోళ్ళ నారాయణ స్వామి అచ్యుతమ్మ దంపతులు 5,116 రూ,

హైదరాబాద్ మహా నగరానికి చెందిన పెద్దిబోయిన అంకినీడు ప్రసాద్ వెంకటలక్ష్మి దంపతులు స్వామి వారి అన్నదాన పథకానికి 5,116 రూ, సమర్పించారు. వారిని ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ వేద పండితులు అవధాని, వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి బి వెంకట రమణమూర్తి స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు

## ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడి 29వ వర్ధంతి

- దేశంలో తెలుగువారి సత్తా చాటిన నాయకుడు నందమూరి తారక రామారావు



**కూనవరం,పెన్ పవర్,జనవరి 18.**పేద ప్రజలకు కిలో బియ్యం 2 రూపాయలకు ఇచ్చి పేదల ఆకలని తీర్చిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని మండల కేంద్రంలోని టిడిపి మండల అధ్యక్షుడు బారపాటి ప్రకాష్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహానికి ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు జమాల్ ఖాన్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు,మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు,గడ్డిపాటి ప్రసాద్,గడేసుల రంజిత్ మాట్లాడుతూ పేద, బడుగు,బలహీన వర్గాల వారి కోసం మొట్టమొదటిగా సంక్షేమ పథకాలకు నాంది పలికిన నాయకుడు ఎన్టీ రామారావు అని అన్నారు.దేశంలో తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించి,దేశంలో అతి తక్కువ కాలంలో ముఖ్యమంత్రి అయ్యి ఆంధ్ర రాష్ట్రాన్ని పాలించిన ఏకైక నాయకుడని,అందుకే రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు,రొట్టెలు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కన్యకా పరమేశ్వరి,మాజీ సర్పంచి కట్టం సునీత,గడేసుల ప్రేమ్చంద్,చలికాని ఉమామహేశ్వర రావు,కోఆప్షన్ సభ్యులు ఎస్ కె షరీఫ్,మండల కోఆర్డినేటర్ ఎస్.కె రసూల్,రాజారావు,నోముల సత్యనారాయణ,చదలవాడ ప్రతాప్,చదలవాడ శివ,కారం రత్తయ్య,బండారు శివయ్య,లంబు వాసు,దీకొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం





- టిడిపి నాయకుల తీరును తప్పుపట్టిన జనసేన బిజెపి నాయకులు
- కలిసి పనిచేద్దాం..మంచి కార్యక్రమాలు చేద్దామంటూ పిలుపు
- ఒకరిద్దరి కోసం మండల ప్రజలను ఇబ్బంది పెట్టవద్దంటూ ఎమ్మెల్యేను కోరిన నాయకులు

**గోకవరం పెన్ పవర్ జనవరి 18 :** మండల జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ 29 వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్థానిక దేవీచౌక్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజెపి నాయకులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యుగపురుషుడు,ప్రధాని అయ్యి దేశాన్ని సమర్ధవంతంగా నడిపించగల సమర్ధత కలిగిన ప్రజానాయకుడు, హైదరాబాద్ లో విచ్ఛిన్నకర శక్తులు విద్వేషాలు రెచ్చగొడుతున్న సమయంలో ముఖ్యమంత్రిగా విద్రోహశక్తులను అడ్డుకుని హైదరాబాద్ లో శాంతిని నెలకొల్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని శ్లాఘించారు.వరసాల ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తున్న సమయంలో టిడిపి నాయకులు కూటమి నాయకులను ఆహ్వానించకుండా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని జరపడాన్ని ఆక్షేపించారు.మండల బిజెపి అధ్యక్షుడు ఇనకోటి దొర మాట్లాడుతూ మండలంలోని కూటమి నాయకులందరం కలిసి పనిచేద్దామని,మంచి కార్యక్రమాలు చేద్దామంటూ పిలుపునిచ్చారు. మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు గవిని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్థానిక టిడిపి నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే పర్యటన సమాచారం తెలియజేయడం లేదని ఆరోపించారు .మండల ప్రజలకే కాకుండా గోకవరం మీదుగా ప్రయాణించే ప్రయాణీకులకు నరకం చూపిస్తున్న ఠాణా సెంటర్లోని ఇరుక వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టి పూర్తిచేయాలని,ఒకరిద్దరి లాభం కోసం వంతెన నిర్మాణం నిలిపివేద్దని స్థానిక ఎమ్మెల్యేను బిజెపి జనసేన నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన నాయకులు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు పాల్గొన్నారు .

## తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయానికి ప్రతిరూపం : ఎన్టీఆర్

ర్యాలి గ్రామ టిడిపి అధ్యక్షులు మెర్ల నాగేశ్వరావు.





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 18:**తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ర్యాలి గ్రామంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద శనివారం ఎన్టీఆర్ చిత్రపటానికి ర్యాలి గ్రామ పార్టీ అధ్యక్షులు మెర్ల నాగేశ్వరావు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.ప్రభంజనం. అదొక సంచలనం. తెలుగువాడి విశ్వరూపం. వెండితెరపై రారాజుగా వెలుగొందారు, రాజకీయాల్లో మహానాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందిఅన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు, బూత్ ఇన్చార్జిలు , పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన తాళ్ళపూడి పి.హెచ్.సి సిబ్బంది



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 18:**ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు శనివారం తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ హారిక గుప్త, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. నేను నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ, ఈ రోజు నుండి నా తోటి వారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని, మన ఆంధ్రప్రదేశ్ ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం



**వై రామవరం, పెన్ పవర్,జనవరి 18 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తాహసిల్దార్ పి. వేణుగోపాల్ తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తాహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్నా తుప్పలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్, అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, ఎస్సై రామకృష్ణ, ఎంపీడీవో రవి కిషోర్, మండల స్పెషల్ ఆఫీసర్ చిట్టిబాబు, మండల టిడిపి అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి, పలువురు ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన వ్యక్తి ఎన్టీఆర్, చిరస్మరణీయుడు



- రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్
- రాష్ట్ర కార్యదర్శి బొడ్డు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 18:**టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను సీతానగరం మండలంలోని పురుషోత్త పట్నం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి అయిన బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ పేద ప్రజల కోసం పనిచేయాలని ఉద్దేశంతో పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా అద్భుతమైన పరిపాలన సాగించిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ అనుభవం లేకపోయినా అనేక నిర్ణయాలు తీసుకుని మున్సిబు,కర్ణాల వ్యవస్థ రద్దు, రెండు రూపాయలకే బియ్యం, మాండలిక వ్యవస్థ వంటి చట్టాలను అమలుపరిచారని,గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు సౌకర్యం,వైద్య సౌకర్యాలను కల్పించడం జరిగిందని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం బియ్యం అందజేసి అన్నం తినే అవకాశాన్ని కల్పించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని,ముందు చూపుతోటి అనేక సంస్కరణలను తీసుకొచ్చి రాష్ట్రంలో మంచి బాటలు వేశారని, అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఎన్నికల్లో చంద్రబాబు ఏదైతే హామీలు ఇచ్చారో ఆహామీలన్నీ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, అలాగే రాజానగరం నియోజకవర్గంలో ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలను అమలు చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఏడువారాల వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు





వేకువ జాము నుండే స్వామివారు భక్తులకు దర్శనం



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 18:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న కలియుగ పుణ్యక్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి కొలివైవున్న స్వయంభు క్షేత్రానికి భక్తులు వేలాది గా తరలివస్తున్నారు. శనివారం వేకువ జామున గౌతమీ గోదావరి నదిలో తల స్నానలను ఆచరించి సంప్రదాయమైన దుస్తులతో స్వామి వారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు నిర్వహిస్తూ గోవిందా గోవిందా వెంకటరమణ గోవిందా అనే నామంతో ఆలయమంత మారుమోగే విధంగా భక్తుల గోవింద నామముతో స్వామి వారి కరుణాకటాక్షం తమపై ఉండాలని ఆలయంలో ఏర్పాటుచేసిన క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటుచేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము స్టేషన్ సిబ్బందితోఆలయం చుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసి ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిరక్షించారు. శనివారం ఒక్కరోజే స్వామి వారి ఆదాయం 34 లక్షల 58,129 రూపాయులు వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎన్ఎస్ చక్రధర్ రావు తెలిపారు.

## విభేదాలు బయట పడ్డాయి

**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 18 :**తెలుగుదేశం పార్టీలో గత కొంత కాలంగా సాగుతున్న విభేదాలు బయట పడ్డాయి.వైసీపీ పార్టీని ఓడించటంలో సమిష్టి కృషి పని చేసింది.పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల నుంచే లోలోపల విభేదాలు చోటుచేసుకున్నాయి.ఏనాడు బయట పడకపోవటంతో విషయం కాస్త పార్టీ పెద్దల వరకు పత్రికా ప్రకటనల వరకు వెళ్ళలేదు.తాజాగా శనివారం జరిగిన 29వ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కుక్కునూరు మండల తెలుగుదేశం ప్రెసిడెంట్ ఒంటెద్దు పోకడలు వల్ల అవమానం జరిగిందంటూ

ఆ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి వచ్చిన ఆ పార్టీ ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి,మండల మహిళా అధ్యక్షురాలు వనామా భాగ్యలక్ష్మి,టౌన్ ప్రెసిడెంట్ మురళీ మోహన్ వెళ్లగా ప్రోటోకాల్ ప్రకారం అయినా పిలవకుండా అవమానం చేశారంటూ మండల ప్రెసిడెంట్ తీరును ఖండిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## మలకపల్లిలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 18:**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మలకపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చేసిన సేవలను, అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, మాజీ సర్పంచ్ మద్దిపాటి ప్రకాశరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కి నివాళులర్పించారు.

## నవోదయ ఎంట్రన్ పరీక్షలకు 150 మంది ఆబ్సెంట్





**వై రామవరం, పెన్ పవర్,జనవరి 18 :** శనివారం నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ పరీక్షలకు 150 మంది ఆబ్సెంట్ అయ్యారని మండల తాసిల్దార్ పి వేణుగోపాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆరో తరగతిలో జాయిన్ అవ్వడం కోసం నవోదయ విద్యాలయం శనివారం ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వై రామవరం మండలం పి ఎర్రగొండ లో ఉన్న ఇ ఎం ఆర్ పాఠశాలలో శనివారం పరీక్ష నిర్వహించారని తెలిపారు. 264 మంది విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారని, 114 మందే పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 150 మంది విద్యార్థులు సమాచార లోపంతో హాజరు కాకపోయి ఉండవచ్చునని తాసిల్దార్ అనుమానం వ్యక్తం చేశారు.ఈ పరీక్ష కేంద్రాన్ని రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్, అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, మండల స్పెషల్ ఆఫీసర్ చిట్టిబాబు, ఎంపీడీవో రవి కిషోర్ తదితరులు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారని తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి.




**కె గంగవరం పెన్ పవర్ జనవరి 18:** కె గంగవరం మండలం పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో గల కె గంగవరం మెయిన్ సెంటర్ నందు ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని పామూరు ఎస్సై జానీ భాష తెలిపారు. జానీ భాష మాట్లాడుతూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే సురక్షితంగా వారి యొక్క గమ్యాన్ని చేరుకోగలరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన కలిగే ప్రయోజనాలు గురించి వాహనదారులకు వివరించారు.ప్రజలకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం పై అవగాహనా కల్పించారు.యువత అధిక శాతం మంది సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారని వాటి వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా అవసరమని ఏకగ్రతతో నడిపితే ప్రమాదాలు నివారించవచ్చుఅన్నారు. జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో పామర్రు పోలీస్ స్టేషన్ సిబ్బంది,ద్విచక్ర వాహనదారులు,ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఉన్నంతకాలం మరువలేని నాయకుడు ఎన్టీఆర్

- తాత ఆశయ సాధనలో నారా లోకేష్ మార్క్
- కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి దంపతులు



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 18:** తెలుగుజాతి ఉన్నంత కాలం మరువలేని నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అలాగే తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజక వర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నియోజవర్గంలో పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలంకరణ చేసి నివాళులర్పించారు. తొలుత ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సర్పవరం గ్రామంలోని భవన్నారాయణ స్వామి ఆలయం సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామ టిడిపి శ్రేణులతో కలసి గజమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. తదుపరి సర్పవరం ఎన్టీఆర్ కూడలి వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎంఎల్ఏ పంతం నానాజీ,

కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి అనంత లక్ష్మి దంపతులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అనుక్షణం పనిచేస్తున్నారని తెలిపారు. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది ఎన్టీఆర్ అన్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంతో ఈసారి చరిత్ర సృష్టించాలని తాత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీకి ఒక రికార్డు సాధించి పెట్టాలని లక్ష్యంగా ఎంచుకున్న జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ ఎంతో ప్రణాళికాబద్ధంగా టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారని ఫలితంగా దేశ చరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ కి లేని విధంగా కోటి కి పైగా సభ్యత్వాలు చేపట్టి ఎన్టీఆర్ వర్ధంతి నాటికి కోటి సభ్యత్వాలను నివాళిగా అందించారన్నారు. తెదేపా కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా నారా లోకేష్

కోటి మందికి ఒకేసారి బీమా పాలసీ చేపట్టారని అన్నారు. 29 ఏళ్లు గడిచిన ఎన్టీఆర్ స్మృతులు నేటికీ ప్రజల కళ్లఎదుట మెదులుతున్నాయని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహానుభావుడు ఎన్టీఆర్‌ను తెలుగుజాతీ ఎన్నటికీ మరువదని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత ఎన్టీఆర్

కాకినాడలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 18 :** తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత, వారి సంక్షేమం కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసిన ఘనత కేవలం నటసార్వభౌముడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారికే దక్కిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, తెదేపా జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతిని పురస్కరించుకొని కాకినాడ సిటీ నియోజకవర్గం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి, పేరాబత్తుల రాజశేఖర్ తదితరులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, జిల్లా పరిషత్ సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శాంతినగర్ నందు పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు నందమూరి బసవతారకం రామారావు బస్ షెల్టర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్, వనమాడి కొండబాబు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నందమూరి తారకరామారావు మాటలు నేటికి ఆచరణీయమని, మరణం లేని మహా పురుషుడు అన్న ఎన్టీఆర్ అని, ఆంధ్రప్రధేశ్ ఖ్యాతిని ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నలుదిశలా వ్యాప్తి చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. పేదల, బడుగు వర్గాల అభ్యున్నతికే తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబా, కొల్లాబత్తుల అప్పారావు, తాజుద్దీన్, ఎండి ఆన్సర్, బోళ్ల కృష్ణ మోహన్, అమన్ జైన్, బలసాడి రంగారావు, తుమ్మల సునీత రమేష్, సికోటి అప్పలకొండ, బంగారు సత్యనారాయణ, ఏవిడి మెంటారావు, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, చింతలపూడి రవి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ కాకినాడలో అందరూ భాగస్వాములు కావాలి

- స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో కమిషనర్ భావన
- ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ. పెన్ పవర్ జనవరి 18 :** రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో నగరప్రజలందరూ భాగస్వాములు కావాలని, మన కాకినాడను పరిశుభ్రమైన నగరంగా ఉంచాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. ప్రతినెలా మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆదేశాల మేరకు శనివారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. 'న్యూ ఇయర్%-%క్లీన్ స్టార్ట్' అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ భావన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పంతం నానాజీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అలాగే కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే నగరవాసులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుకుగా మార్కెట్‌కు సంప్రదాయ క్లాత్ సంచులు తీసుకువెళ్లాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేలా నగరపాలక అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ



సందర్భంగా నగరపాలక అధికారులు, సిబ్బంది, సచివాలయం, పారిశుధ్య సిబ్బంది ఇలా అందరితో కమిషనర్ భావన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీగా కొండయ్యపాలెం ఫ్లైఓవర్ సెంటర్ సమీపానికి వెళ్లి అక్కడ మానవహారం నిర్వహించారు. అలాగే నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట రహదారిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఈ కామేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, మేనేజర్ సత్యనారాయణ, ఆర్ఓ శిరీష్ ఇలా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో మరోవైపు నగరంలోని అన్ని సచివాలయాల పరిధిలోనూ ఉదయం ఏడు గంటలకు స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా వీధులు, డ్రెయిన్లు, టాయిలెట్లను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. వార్డు సచివాలయాల సెక్రటరీలు, ఎమినిటీస్, వెల్ఫేర్ సెక్రటరీలు, ఇలా సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీ ప్రకటన హర్షణీయం

**జనసేన నాయకులు మల్లాడి రాజేంద్ర**

**కాకినాడ. పెన్ పవర్ జనవరి 18 :** విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీపై జనసేన నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నష్టాల నుండి పునరుద్ధరణ ప్యాకేజీ కింద కేంద్రం 11,440 కోట్లు కేటాయించిందని ఇందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి, కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటన వేలాదిమంది కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. దీనికోసం కేంద్ర మంత్రులు కుమారస్వామి, నిర్మల సీతారామన్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి స్థాయిలో నిలదొక్కుకునేందుకు లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహదపడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవడం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవం అయిన స్టీల్ ప్లాంట్ పునరుద్దరణకు పాటుపడిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

- స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దాం
- డాక్టర్ చప్పిడి



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 18 :** తెలుగు ప్రజల ఆరాధ్య దైవము తెలుగు కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు మన అన్న నందమూరి తారక రామారావు అని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కరప గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి జిల్లా కలెక్టర్ షాన్మోహన్ తో కలిసి గ్రామంలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని డంపింగ్ యార్డ్ మరియు స్మశాన వాటిక సమస్యలను కలెక్టర్ దృష్టికి జనసేన నాయకులు భోగి రెడ్డి గంగాధర్ మండల అధ్యక్షులు దేవి వెంకన్న బిజెపి నాయకులు దుర్గారావు వారితో కలిసి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నడకుదురులో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో కరప సర్పంచ్ సాదె ఆశాజ్యోతి, ఎండిఓ అనుపమ, శానిటరీ సిబ్బంది , జగ్గారావు మండల టిడిపి అధ్యక్షురాలు వెంకటలక్ష్మి స్థానికులు పాల్గొన్నారు అలాగే నడకుదురు గ్రామ సర్పంచ్ దేగల లలిత కుమారి చంద్రశేఖర్ అలయన్స్ గవర్నర్ వనమి శ్రీనివాసరావు, జయేంద్ర బాబు గొల్లపల్లి శేఖర్ కోతల గోవిందు పబినీడి సూరిబాబు గ్రామ కార్యదర్శి వనజ, షైనీ నాగసత్య పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నడకుదురు జనావళి వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# ఛత్రపతి శివాజీ, వివేకానందుని విగ్రహాల ఏర్పాటుకు సంకల్పంయికంబాల శ్రీనివాసరావు



**గోకవరం పెన్ పవర్ జనవరి 18 :** జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం నియోజకవర్గాల్లో ఛత్రపతి శివాజీ, వివేకానందుని విగ్రహాల ఏర్పాటుకు సంకల్పించినట్లు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. శనివారం గోకవరంలో బిజెపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. ప్రజల్లో చైతన్యభావం పెంపొందించేందుకు ప్రజల భాగస్వామ్యంతో మూడు నియోజకవర్గాలలోని ప్రతిగ్రామంలోను ఛత్రపతి శివాజీ, వివేకానందుని విగ్రహాల తోపాటు శుశ్రూతుడు, చరకుడు, నాగార్జునుడు, ఆర్యభట్ట విగ్రహాలను ఏర్పాటుచేయడానికి సంకల్పించినట్లు కంబాల శ్రీనివాసరావు తెలిపారు.

# మాజీ సర్పంచ్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం పెన్ పవర్ జనవరి 18 :** ఇటీవల మృతిచెందిన వెదురుపాక టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్, నీటి సంఘం అధ్యక్షులు బత్తుల నరసింహారావు దశదినకర్మ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ హాజరై నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు . నరసింహారావు కుమారుడు మండల ఐటీడీపీ ఛాంపియన్ బత్తుల శ్రీనివాస సారంగదరుడును వారి కుటుంబ సభ్యులను నెహ్రూ, నవీన్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ నరసింహారావు సేవలు పార్టీకి మరువలేనివని అటువంటి నాయకుడిని కోల్పోవడం చాలా దురదృష్టకరమన్నారు. నవీన్ కుమార్ మాట్లాడుతూ బత్తుల కుటుంబం మాకు ఇప్పటివరకు అండగా నిలిచిందని, వారి కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి... ఎమ్మెల్యే నల్లమిల్లి..



**అనపర్తి, పెన్ పవర్, జనవరి 18:** రైతులకు మేలు చేయడం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు ఆలోచిస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం అనపర్తి మండలం రామవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన సామూహిక ఎలుకల నివారణ కోసం ఎలుకల మందును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతాంగ అవసరాలను నీటిపారుదల అంశాలను కనీసం పట్టించుకోలేదని ఆ వ్యవస్థలన్నీ నిర్వీర్యమై ఉన్నాయని వాటిని పునరుద్ధరించడం కోసం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వంలో నీటి సంఘాల ఎన్నికలను జరిపించలేదని ఆ ఎన్నికలను నిర్వహించిఆ వ్యవస్థను బలోపేతం చేసింది అన్నారు. ప్రభుత్వం అందించే ఎలుకల మందు ద్వారా సామూహికంగా ఎలకలను మట్టుపెట్టి పంటలను పరిరక్షించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందించే ఎలుకల మందును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు కర్రి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు గుడిమెట్ల సత్యనారాయణ రెడ్డి, సభ్యులు చెల్లారెడ్డి, అప్ప రెడ్డి, భాస్కర్ రెడ్డి, మిల్లు సత్యం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ జిజిహెచ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 18 :** గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి కాకినాడ లో శనివారం ఉదయం 7 గంటలకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను అందరితో చెప్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ పి శ్రీనివాసన్ డాక్టర్ యమునా డాక్టర్ విజయభాస్కర్ నర్సింగ్ సూపర్డెంట్, నర్సింగ్ సిబ్బంది, హెల్త్ ఇన్స్పెక్టర్ పారిశుధ్య సిబ్బంది మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామికి ఘనంగా తైలాభిషేకములు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి18:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు
శనివారం అధికసంఖ్యలో భక్తులు తైలాభిషేకములు లో పాల్గొన్నారు.ఈసందర్భంగా తైలాభిషేకములు ద్వారా 1లక్షా43వేల6వందల80రూపాయలు, అన్న ప్రసాదం విరాళాలుగా 41వేల232రూపాయలు మొత్తం వెరసి1లక్షా84వేల912రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చిందని కార్యనిర్వహణాధికారి ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ.వర్ధంతి

- టిడిపి,జనసేన,బిజెపి,మండల నాయకులు



**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి18**
మండలంలోని రేఖపల్లి జంక్షన్,వద్ద శనివారం టిడిపి, జనసేన,బిజెపి,మండల నాయకులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కీ:శే నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని,కథానాయకుడిగా రాజకీయ ప్రజానాయకుడిగా ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని,కొనియాడారు ఈ కార్యక్రమంలో చింతూరు ఆయుర్వేద వైద్యులు జమాల్, ఖాన్,టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి,మాజీ జడ్పిటిసి ఎం.రామారావు,వైస్, ఎం.పి.పి.వి.భాగ్యలక్ష్మి,ఎం.పి.టి.సి.వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, తెలుగు మహిళా అధ్యక్షురాలు అకోజు భాగ్యలక్ష్మి,రాష్ట్ర ఎస్.టి.సెల్,కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్,తెలుగు యువత ఆర్గనైజింగ్,కార్యదర్శి బొర్రా నరేష్,రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య,నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్యప్రకాశరావు,ఐటిడిపి కన్వీనర్,సిద్ధూ మాజీ మండల అధ్యక్షులు గొంది చంద్రయ్య,మాజీ సొసైటీ చైర్మన్,ఎం.చంద్రశేఖర్,టిడిపి సీనియర్,నాయకులు బొర్రా నరసింహారావు,మామిడి రాజు,బిజెపి అధ్యక్షులు ఎం.రాంబాబు,జనసేన నాయకులు మైహన్,రెడ్డి,టిడిపి,జనసేన,బిజెపి,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి.

**టి నరసాపురం పెన్ పవర్, జనవరి 18:**అనుమానాస్పద స్థితిలో బాలిక మృతి చెందిన సంఘటన శనివారం గ్రామంలో జరిగింది. టి నరసాపురం ఏ ఎస్ ఐ జయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న బాలిక తన అమ్మమ్మ ఇంటివద్ద శనివారం ఉదయం మరుగుదొడ్లోకి వెళ్లి ఎంతకు బయటకు రాకపోవడంతో అమ్మమ్మ వెళ్లి చూడగా దొడ్లో స్పృహ కోల్పోయిఉందని,ప్రాథమికవైద్యం నిమిత్తం ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం చేయించి మెరుగైన వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు అని తెలిపారు.బాలిక తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ తెలిపారు.

## పెదపాడులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**ఏలూరు పెన్ పవర్ ,జనవరి 18 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో అమిల్ జమ తెలిపారు. పంచాయతీ పరిధిలోని వీరమ్మకుంట రహదారిలోని పారిశుధ్యం తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయం సిబ్బంది, మండల టిడిపి నాయకులు అనిల్ కుమార్, లావేటి శ్రీనివాస్ గ్రామపంచాయతీ, సచివాలయం ఉద్యోగులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి డి వినోద్ కుమార్, డ్వాక్రా సంఘాలు మహిళలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చిత్ర పటానికి మంత్రి సుభాష్ నివాళి



- ఎన్టీఆర్ ఆశయ సాధనే నేటి తరానికి స్ఫూర్తి
- ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం

**కాజులూరు,పెన్ పవర్,జనవరి 18:** ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నిదానంతో తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగువాడి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.శనివారం స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయమని అన్నారు. పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. 1982లో టీడీపీ పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ లో అధికారంలోకి వచ్చి గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛన్, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇస్తూ వారిని దత్త పుత్రులుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి ముందుకు సాగిపోతుందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్ఫూర్తిని భవిష్యత్తులో కుడా కొన సాగిస్తూ, రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి సుభాష్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతీక రక్తదానం

**-మంత్రి వాసంశెట్టి సుభాష్**



**కాజులూరు,పెన్ పవర్, జనవరి 18:**మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఆకలి తీరుతుందని, రక్తదానం చేస్తే నిండు ప్రాణాలను కాపాడతామని పేర్కొన్నారు.సేవాదక్షతకు మారుపేరుగా, పేదల పక్షపాతిగా ఎన్టీఆర్ సేవలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, గొప్ప మానవతా వాదిగా ఎన్టీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. సమాజంలో మానవ రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని, రక్తదానం చేయడం ఒకటే మార్గమని మంత్రి సుభాష్ అన్నారు.రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని స్వచ్ఛందంగా రక్తం దానం చేయాలన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రక్తనిధి ఏర్పాటు చేస్తామన్నారు. రక్తానికి కులం, మతం, వర్గం,ప్రాంతం వంటి బేధాలు ఉండవని, కేవలం ప్రాణం కాపాడడం మాత్రమే తెలుసు అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,కూటమి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులు సిబ్బంది, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి - సత్యనారాయణ





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 19:**ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్ వి వి. సత్యనారాయణ అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కమిటీ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యదర్శి సత్యనారాయణ , సహాయ కార్యదర్శి విశ్వేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ మోసాల కొండలరావు, సిబ్బందితో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యారు. కార్యాలయం చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు పనికిరాని మొక్కలను తొలగించారు. అలాగే మండల పరిషత్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సైతం శుభ్రం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని ఆయా కార్యాలయాల వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖ అధికారులు, సిబ్బందులు పాల్గొన్నారు. అలాగే గోపాలపురంలో ఈ కార్యక్రమం పై సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## చేంజెస్ కార్యాలయంలో పి.ఎం.పీ.ఎస్ ఈ శిక్షణ కార్యక్రమం



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 18 :**చేంజెస్ కాకినాడ ప్రివెన్షన్ యూనిట్ లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ యూనిట్ పర్యవేక్షణ లో చేంజెస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. పుష్పా కుమారి ఆదేశాలతో, చేంజెస్ కాకినాడ సిబ్బంది తో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . స్థానిక రమణయ్య పేట చెంజెస్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డి ఎల్ టి ఓ ఆఫీసర్ రోనంకి రమేష్ హాజరయ్యారు. క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ కేవిఆర్ శైలజ, డిస్ట్రిక్ట్ ఐసీటీసీ సూపర్విజర్ ఏ. బుజ్జిబాబు సిబ్బంది కి పీఎంపీ ఎస్ ఈ ప్రాముఖ్యత గురించి సిబ్బంది కి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా చేంజెస్ ప్రాజెక్ట్ మేనేజర్ పి. దుర్గ భవాని యు ఈ టి ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ టి. రాజ పి ఎం పి ఎస్ ఈ చెయ్యడం ద్వారా దాగి ఉన్న కొత్త కమ్యూనిటీ గుర్తించి, వారి మెరుగైన సేవలు అందించడం ద్వారా 2030 నాటికి జీరో న్యూ ఇన్ఫెక్షన్స్ అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం లో పి.ఈ.ఎస్, ఓ.ఆర్. డబ్ల్యూ లు 23 పాల్గొన్నారు. ప్రాజెక్ట్ చేంజెస్ సిబ్బంది శివా, సునీత, గౌరి, రాము, నాగదుర్గ, సరోజ, గాయత్రి, సుశీల యుఈటీఎస్ సిబ్బంది రాజా, మోహన్, దేవా తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి ఎన్టీఆర్





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 18:**ఆంధ్రుల యొక్క కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా ఇనుమడింప చేసిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీఆర్ అని పలువురు టిడిపి నేతలు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు శనివారం జరుపుకున్నారు. గోపాలపురంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు జ్యేష్ఠ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే నల్లజర్ల మండలం అనంత పల్లి లో మాజీ ఎంపీపీ జమ్ముల సతీష్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రులకు రాజకీయ ప్రస్థానం అన్న ఎన్టీఆర్ తోటే మొదలైంది అన్నారు. ఆయా హయంలోనే మారుమూల గ్రామాల సైతం ఎంతో అభివృద్ధి చెందాయి అన్నారు. అటువంటి వ్యక్తి తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఆయన ఆశయాలను ఆయన కన్న కలలను కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనపం ప్రసాద్, ముప్పిడి అశోక్, గంగయ్య ,సుబ్బారావు, గామి సురేంద్రం, ఉండవల్లి దుర్గాప్రసాద్, తానేటి వీరరాఘవులు, ఈలి శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే నల్లజర్ల మండలంలో బోయపాటి సుబ్బారావు, కే. శ్రీనివాస్, బురుమిల్లి శ్రీనివాస్, కాంగ్రెడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ప్యాకేజీ తో స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం

**కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ, పెన్ పవర్ జనవరి 18:** నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను గట్టెకించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమని, ప్యాకేజీ తో స్టీల్ ప్లాంట్ పూర్వ వైభవం సాధిస్తుందని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం తో తెలుగు ప్రజల సుదీర్ఘ పోరాటం, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ నేడు నష్టాల బారిన పడి మనుగడ కష్టమైన తరుణంలో ఆశాదీపంలా కేంద్రం రూ. 11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిందన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల భవిష్యత్తు కోసం గతంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనేక రూపాల్లో చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణను గాలికి వదిలేసి దొంగ దీక్షలు పేరుతో డ్రామాలు ఆడిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి నాయకుల ప్రత్యేక కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

## దుగ్గిరాల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**ఏలూరు పెన్ పవర్ ,జనవరి 18 :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి సాయి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ఆవరణను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సిబ్బంది, టిడిపి నాయకులు గుంజా క్రీస్తు మణి మధు బాబు, ఉప సర్పంచ్ చింతమనేని శివ గోపాల్,గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్యదర్శి, డ్వాక్రా సంఘాలు మహిళలు పాల్గొన్నారు.

## ఆంధ్రుల ఆత్మ అభిమానం కు మారుపేరు ఎన్టీఆర్



**పెన్ పవర్ ,జనవరి 18 :** ఆత్మ అభిమానానికి మారుపేరు ఎన్టీఆర్ అని టిడిపి మండల కమిటీ అధ్యక్షులు పాము అర్జున కొనియాడారు .శనివారం మండలంలోని నెల్లిపూడి లో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి ఎన్టీఆర్ తోనే ప్రారంభమైందని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ హయాంలోనే ప్రారంభమయ్యాయని కొనియాడారు . నేటికీ పేదలపాలిటీ దేవునిగా ఎన్టీఆర్ ను కొలుస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో గంగవరం మండల ప్రధాన కార్యదర్శి దుమ్ముల భాను ప్రకాష్ అమూదాలబంద ఎంపీటీసీ పండా ఆదినారాయణ,నియోజకవర్గం నాయకులు బండి వెంకటరమణ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి పామర్తి వీరబాబు,యువత అధ్యక్షులు బొట్టా కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సింహాద్రి రాంబాబు,నియోజకవర్గం సోషల్ మీడియా పులాగే రాజు,నెల్లిపూడి గ్రామ నాయకులు పిసా అధ్యక్షులు అన్నిక నాగేశ్వరావు,తుపాటి నాగేశ్వరావు, కొంజర్ల సత్యనారాయణ,దుమ్ముల రాంబాబు,మాడిమి వందనం,గొల్లపల్లి స్వర్ణ,గంగరాజు, ఆచార్య,జట్ల కొండ,మొల్లేరు నాయకులు గుత్త శ్రీరాములు,కమ్మరి రాంబాబు మండల జనసేన నాయకులు జగ్గు గోపాల్ కృష్ణ ,చింత పల్లి రాంబాబు గంగవరం తెలుగు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా పవన్ అన్న ఉండగా - సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 19:**జనసేన పార్టీ కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. శనివారం దేవరపల్లి గ్రామానికి చెందిన అనిశెట్టి నాగ దుర్గ ప్రసాద్ కుటుంబానికి పార్టీ తరపున వచ్చిన ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణరాజు మాట్లాడుతూ కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ భరోసా ఇస్తున్నారు అన్నారు. ఆయన ఆశయా సాధనే క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వ్యక్తులు ప్రమాదం జరిగితే ఆదుకోవడం అన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా ప్రాణాలు కోల్పోతేఆహ్ కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇది అద్భుతమైన కార్యక్రమం అని కార్యకర్తలకు ఎంతో అండగా ఉంటుందన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా 18 మంది ప్రమాదాలకు గురయ్యారని ఆ చెక్కులను ఏలూరులో రాష్ట్రమంత్రి నాదేండ్ల మనోహర్ అందించారన్నారు. అయితే గోపాలపురం నియోజకవర్గం లో దేవరపల్లి మండలానికి చెందిన దుర్గాప్రసాద్ ఎన్నికల సమయంలో విజయోత్సవ ర్యాలీ జరిగే సందర్భంలో ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. ఆ కుటుంబానికి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కంబాల సత్తిబాబు, మాధవరపు వెంకటేశ్వరరావు, జాజిమొగ్గల శ్రీనివాస్, కొడమంచిలి శ్రీనివాస్, సూడిశెట్టి బాలు, కొండపల్లి రమేష్, దాసరి శేషారావు, పోలుమాటి నాని, ఆకుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత- ఎంపీడీవో రామకృష్ణ





**గంగవరం, పెన్ పవర్, జనవరి 18 :**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో పి జి రామకృష్ణ అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం గంగవరం సచివాలయం వద్ద ఎంపీడీవో పీజీ రామకృష్ణ సర్పంచ్ కలుముల అక్కమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఉద్యోగులు ,ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం, సచివాలయం, గ్రామంలో పలుచోట్ల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బులియమ్మ, కోఆప్షన్ సభ్యులు చిన్నారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవతి, విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి రామలత, వీఆర్వో వెంకన్న దొర అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 18:** తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆలమూరు మండలంలోని 18 గ్రామాల్లో శనివారం కూటమి నాయకులు,అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఆయా గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని తొలిసారి రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది ఎన్టీఆర్ అని,నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాలవారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాదని ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కాజులూరు, పెన్ పవర్, జనవరి 18**: మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.శనివారం మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు చుండ్రు వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘన నివాళి అర్పించారు.ఈసందర్భంగా వీర్రాజు చౌదరి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు అలనాటి యుగపురుషుడు అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. తణుకువాడ, చేదువాడ, ఆర్యవటం, కాజులూరు,తదితర గ్రామాలలో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి శేషారావు,వల్లు అర్జున్, పేపకాయల బాబ్జీ,అంగర కృష్ణ,గుత్తాల శేషు,పెంకే విష్ణు మూర్తి,తోట కృష్ణ,దడాల సూర్య రావు,పెంచే అప్పారావు, తాతబ్బాయి, మాధవరపు శ్రీరామమూర్తి,కొల్లు హనుమంతు, పితాని సతీష్,వనుం వీరబ్రహ్మం, దడాల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పల్లెలతో స్వచ్ఛ ఆంధ్ర సాకారం



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 18:**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రగా మారుతుందని 18 గ్రామాల్లోనూ పదం పదం కలిపి కదం తొక్కారు పంచాయతీ అధికారులు, సిబ్బంది, నాయకులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణలో లోపాలు తలెత్తకుండా పల్లెలను పరిశుభ్రతకు నెలవుగా మారుస్తామని ప్రతిజ్ఞలు చేశారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ర్యాలీలు నిర్వహించారు. పరిసరాలు అధ్వానంగా ఉన్నచోట తామే చీపురు చేతబట్టి శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ భాగస్వాములు కావాలి







**శాసనసభ్యురాలు శిరీష దేవి**

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సింహాచలం**

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 18:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రజలందరూ బాగస్వాములు కావాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం అన్నారు . శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండే విధంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత ఉండే విధంగా 12 నెలలు 12 రకాలుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఆమె అన్నారు . ఏజెన్సీలోని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మన ఏజెన్సీ ప్రాంతం టూరిజం అభివృద్ధి చెందేవిధంగా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని ఆమె అన్నారు. మన గ్రామం, మన మండలం, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం అభివృద్ధి చెందాలంటే అందరూ ఆరోగ్యంగా ఉండి ఎక్కడికక్కడ పరిసరాల పరిశుభ్రత పాటించాలని అదేవిదంగా అందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆమె అన్నారు. మీ మీ గ్రామాలలో సిసి రోడ్డులు మంజూరు అయి రోడ్డులు వేసినప్పుడు డ్రైనేజీ కి స్థలం వదిలి రోడ్డు లు వేయాలని అమె అన్నారు.ప్రతి రోజు అందరు వేడినీరు త్రాగాలని అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమం 12 నెలలపాటు 12 రకాలుగా నెలకొక కార్యక్రమం చొప్పున ప్రతి నెల మూడవ శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం డిసెంబర్ 25వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ఏజెన్సీ ప్రాంతం టూరిజం అభివృద్ధికి అనూకులంగా ఉందని అదేవిధంగా టూరిజం అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టి టూరిజం ప్రాంతంలో ఎక్కడబడితే అక్కడ చెత్తా చెదారం వేయకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పంచాయతీల ద్వారా తగు చర్యలు చేపట్టి మహిళలకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొన్ని టూరిజం ప్రాంతాలలో కాలం చెల్లిన మందులు ఎక్కడబడితే అక్కడ పడేయకుండా నిర్మూలించాలని మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి సమావేశం దృష్టికి తీసుకురాగా వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి కాలం చెల్లిన మందులు ఎక్కడబడితే అక్కడ వేయకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఏజెన్సీలో ప్రతి గ్రామంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో అందరం కలిసికట్టుగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ప్రతి వ్యక్తి ముందుకు రావాలని ఆయన తెలిపారు. ఎక్కడబడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా పంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన చెత్తకుండీలలోనే చెత్త వేసిన ఎడల సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా ఒకచోట చెత్తను డంపు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతం ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలంటే ముఖ్యంగా మన గృహాల చుట్టూ అదేవిధంగా పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రతగా ప్రభుత్వంతోపాటు ప్రజలందరూ కలిసికట్టుగా ప్రజలందరూ ముందుకు రావాలని ఆమె అన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం నుండి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులతో సిబ్బందితో, మహిళా సంఘాలతో, గ్రామ సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బందితో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత గురించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై శాసన సభ్యురాలు, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి అదేవిధంగా వివిధ ప్రజా ప్రతినిధులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె. బాలకృష్ణ,ఎంపీటీసీలు కె.వంశి, ఉలవల లక్ష్మి, గెద్దాడ సర్పంచ్ వి. ప్రసాద్ ,మండల ప్రత్యేక అధికారి షరీఫ్, డి ఎల్ డి ఓ కె. కోటేశ్వరరావు, డిఎల్పిఓ.పి. నర్సింగరావు,ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, తాసిల్దార్ పి. రామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి కె. లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ, అడబాల బాపిరాజు, యం.వీరబాబు, అప్పారావు మహిళా సంఘాలు, వివిధ సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది, వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 12 వ వార్డు లొ టిడిపి స్థాపకుడు ఎన్టీఆర్ 29 వ వర్ధంతి

ఘన నివాళులర్పించిన వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:** తూర్పు నియోజకవర్గం 12వ వార్డు టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నినాదంతో ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చి పేదలందరికీ కూడు గూడు గుడ్డ అందించినటువంటి మహానుభావుడు నా స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. కొనియాడడం జరిగింది.తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి పేద ప్రజలందరికీ ఆయన చేసిన సేవలను పలువురు జ్ఞాపకం చేసుకున్నారు.కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం.పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు,పోలరావు.పార్టీ సీనియర్ నాయకులు దువ్వి తాతారావు, గుండ్ర ఫణీంద్ర నాయుడు,రాపర్తి గణపతి, రేపాక బసవ దేవుళ్ళు,ధనాల ఈశ్వరరావు, సర్వసిద్ధి గోపి, పందిరి నర్సింగ్,తిమోతి, ఆనందు,దువ్విసంతోష్. వానపల్లిగణపతి. రమణ, విజయ,కృష్ణవేణి,తేజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్. టి.ఆర్ వర్ధంతి...



**కురుపాం, పెన్ పవర్, జనవరి- 18:**తెలుగు దేశం పార్టి వ్యవస్థాపకుడు, నటసామ్రాట్ ,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కురుపాం మండల తెలుగు దేశం పార్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర విప్ ,ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి గాంధీ నగర్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలు కోసం ఎన్టీఆర్ రూపొందించిన పథకాలు కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలు సాధనకు ప్రతీఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు. అనంతరం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పళ్లు రొట్టెలు ను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ కెవి కొండయ్య ,నాయకులు కోలా రంజిత్ కుమార్ ,డొంకాడ రామకృష్ణ, చందక రామ కృష్ణ, కర్రి శ్రీనివాసరావు, జివి రమణమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలోనే కార్యకర్తలకు ఐదు లక్షల బీమా అందించడంలో లోకేష్ ప్రత్యేక పాత్ర.....

- కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడు లోకేష్......
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్





**నాతవరం పెన్ పవర్ (జనవరి 18)**:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,మహానేత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన నాతవరంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలు,త్యాగాలను స్మరించుకున్నారు.కోటి సభ్యత్వాలతో తెలుగు దేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు కి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు.దేశ చరిత్రలోనే కార్యకర్తలకు రూ. 5 లక్షల బీమా అందించడంలో లోకేష్ ప్రత్యేకత చూపించడం జరిగిందని తెలియజేశారు.2014 మహానాడులో కార్యకర్తల్ని అన్నదమ్ములుగా,అక్కాచెల్లెళ్లుగా భావించి,ఇచ్చిన మాటను నారా లోకేష్ నిలబెట్టుకున్నారన్నారు.కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకుడిగా లోకేష్ లోకేష్ నిలిచేరన్నారు.స్టిల్ ప్లాంట్ అభివృద్ధి కి 11వేల కోట్లు తీసుకువచ్చిన నారా చంద్రబాబు నాయుడు సత్తా దమ్మున్న నాయకుడు అని విజయ్ అన్నారు.ఈ కార్యక్రమం లో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ జోగు బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపెల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ అప్పి రెడ్డి మాణిక్యం, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,మండల రైతు సంఘం అధ్యక్షులు పైల సూరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ, ఇటంశెట్టి సీతారాం, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు యువకులు పాల్గొన్నారు.

# వందన్ వికాస్ కేంద్రాల ద్వారా ఆర్థిక అభివృద్ధి





## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ జనవరి 18:** ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా.సింహాచలం పేర్కొన్నారు. శనివారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఏడు మండలలలో వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్ లతో, ఎపిడితో, డిపిఎంలతో, ఎపీఎంలతో, సీసీలతో వందన్ వికాస కేంద్రాల ప్రెసిడెంట్లతో వర్క్ షాప్ నిర్వహించి అదేవిధంగా వందన్ వికాస కేంద్రాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వందన్ వికాస కేంద్రాలు ఏజెన్సీలోని ఏడు మండలాల్లో అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏడు మండలాల్లోని 114 వందన్ వికాస కేంద్రాలు ప్రస్తుతం కలవని అదేవిధంగా ఒక్కొక్క వందన్ వికాస కేంద్రానికి 15 లక్షల చొప్పున వివిధ రకాలైన అడవి ఉత్పత్తులు కొనుగోలు చేయుటకు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ వందన వికాస కేంద్రాల సభ్యులు జీడిపిక్కలు, కొండ చీపుర్లు, చింతపండు, పసుపు, జాఫరాలు తదితరవి కొనుగోలు చేసి ప్రాసెసింగ్ అనంతరం జిసిసి ద్వారా మార్కెట్కు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వందన్ వికాస కేంద్రాలకు కొనుగోలు చేసిన ఉత్పత్తులు ఎక్కడికక్కడ తరలించే విధంగా మినీ వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏడు మండలాల్లోని 114 వందల వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లు ఏ ఏ పరికరాలు కావాలో తీర్మానులతో ఈ సమావేశానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి వందన్ వికాస కేంద్రానికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా రైస్ మిల్లు కూడా ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ముందుగా ఏజెన్సీలోని టీవీటీజీలకు ప్రత్యేకంగా 4 వందన్ వికాస కేంద్రాల ఏర్పాటైన వాటికి కావలసిన మిషనరీలు కొనుగోలు చేసి అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో అన్ని గిరిజన తెగ వారు ఇంకా వందన వికాస కేంద్రాలలో జాయిన్ కావలసిన వారు ఉంటే జాయిన్ చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈరోజు వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లకు ఏవేవి కొనాలో, ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి పి. దేగలయ్య, డిపియంలు అపర్ణ, పరమేశ్వరరావు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, అన్ని మండలాలకు సంబంధించిన ఏపీఎంలు, సీసీలు, అన్ని మండలాలకు సంబంధించిన వందన్ వికాస కేంద్రాలకు సంబంధించిన ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కె ఎస్ ఆర్ టీం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ తో పాటు దైవ,కల్చరల్,మెడికల్ క్యాంపులు....





- ఎన్నారై,టిడిపి యువ నేత (కేఎస్ఆర్ టీమ్) శెట్టి సతీష్....

**నాతవరం పెన్ పవర్ (జనవరి 18):** ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మాత్రమే కాకుండా దైవ కార్యక్రమాలు,కల్చరల్ అండ్ మెడికల్ క్యాంపులు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని కె ఎస్ ఆర్ టీమ్ ఎన్నారై,టిడిపి యువనేత శెట్టి సతీష్ పేర్కొన్నారు.శనివారం కేఎస్ఆర్ టీమ్ నిర్వాహకులైన శెట్టి సతీష్ మీడియాతో మాట్లాడుతూ ఈ కే ఎస్ ఆర్ స్పోర్ట్స్ లీగ్ లో కబడ్డీ,క్రికెట్,వాలీబాల్ టోర్నమెంటులో విజయవంతంగా మూడవ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా నాతవరం గ్రామంలో పూర్తి చేయడం జరిగిందని ఆయన అన్నారు.అయితే ఈ సంవత్సరం సంక్రాంతికి నాతవరం గ్రామంలో నిర్వహించిన వివిధ టోర్నమెంట్లో వివిధ గ్రామాల నుండి కబడ్డీ 16 టీంలు,క్రికెట్లో 34 టీం లు,వాలీబాల్ లో 10 టీంలు పాల్గొనడం జరిగిందని అన్నారు.కబడ్డీ గేమ్ కి సంబంధించి అచ్చుతాపురం విన్నర్ గా,మొదటి రన్నర్ గా నాతవరం,రెండో రన్నర్పుగా గుండుపాల గ్రామ వారు సాధించడం జరిగిందని అన్నారు.ఇక క్రికెట్ కు సంబంధించి విన్నర్స్ గా నర్సీపట్నం అయ్యన్న టీం,రన్నర్స్ గా నాతవరం గ్రామానికి చెందిన సి ఎస్ ఎస్ టీం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.వాలీబాల్ గేమ్ కి సంబంధించి రన్నర్స్ గా నాతవరం,విన్నర్స్ గా నర్సీపట్నం విజయం సాధించడం జరిగిందన్నారు.అంతేకాకుండా ప్రధానంగా విజేతలకు స్పాన్సర్ చేసిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.సంక్రాంతి సందర్భంగా కేఎస్ఆర్ టీం తరపున ప్రతి సంవత్సరం నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దిగ్విజయంగా,విజయవంతముగా పూర్తి అవ్వడానికి సహకరించిన వివిధ గ్రామాల క్రీడాకారులు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులకు,స్పాన్సర్లకు,మీడియా సోదరులకు,కేఎస్ఆర్ టీమ్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఆయన అన్నారు.





# విమ్స్ లో స్వచ్ఛ ఆంధ్ర దివస్

- స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా: విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 18:** విశాఖపట్నం విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు శనివారం పరిసరాలను వైద్యులు, సిబ్బంది శుభ్రత చేశారు. జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లొ భాగంగా స్వచ్ఛ ఆంధ్ర దివస్ ను విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు..వి మ్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ఆస్పత్రి మొత్తం పరిశుభ్రం చేయడం జరిగిందన్నారు.. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ముఖ్యంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే వైద్యులకు ఆసుపత్రి పరిసరాలు ఆహ్లాదకరంగా.. పరిశుభ్రంగా ఉంటే రోగం వేగంగా తగ్గటానికి అవకాశం ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో విమ్స్ స్వచ్ఛ ఆంధ్ర దివస్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్, కమిటీ సభ్యులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా క్రీస్తు సంఘం చర్చ్ ప్రారంభోత్సవం.





**కె గంగవరం పెన్ పవర్ జనవరి 18:** కె గంగవరం మండలం కోట గ్రామంలో హరిజనపేటలో నూతనంగా నిర్మించిన క్రీస్తు సంఘం చర్చ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వాసంశెట్టి సుభాష్,టీడీపీ సీనియర్ నాయకులు పప్పుల మసేను వెంకన్న (రేవు/శ్రీను) పాల్గొన్నారు. చర్చ్ పాస్టర్ విజయ భాస్కరరావు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి సుబ్బారావు, జనసేన మండల అధ్యక్షులు చిర్ర రాజ్ కుమార్, రవ్వ భూషణం, మల్లిడి వెంకట్రావు,కోటిపల్లి సర్పంచ్ బేబీ సత్తిబాబు, ఎంపీటీసీ మేండి వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ ములకల రామచంద్ర రావు,ఆకుల రమణ,పదం వసంత శ్రీనివాస్,గాలి జగదీష్,గాలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిరాజ్‌ను తొలగించక తప్పలేదు.. మాకు డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ కావాలి: రోహిత్ శర్మ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం బీసీసీఐ శనివారం(జనవరి 18) భారత జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టులో పేసర్, హైదరాబాదీ క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. ఈ విషయంపై కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. సిరాజ్‌ను తొలగించడానికి గల కారణాన్ని వెల్లడించాడు.

**తుస్సుమంటున్న సిరాజ్..**

ఈమధ్య కాలంలో సిరాజ్ ప్రదర్శన అంతంత మాత్రమే. అడపాదడపా రాణిస్తున్నా.. జట్టులో నమ్మకమైన బౌలర్‌గా పేరు తెచ్చుకోలేకపోతున్నారుడు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ .. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలోనూ రెండింటా విఫలమయ్యాడు. ఈ క్రమంలోనే అతన్ని తప్పించారని టాక్.

అయితే, రోహిత్ మాత్రం ఆ విషయాన్ని అంగీకరించలేదు. అతని స్థానంలో కొత్త బంతితో, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయగల పేసర్‌ను కోరుకుంటున్నట్లు తెలిపాడు. ఈ విషయంలో సిరాజ్ కంటే అర్ష్‌దీప్ సింగ్ ముందున్నాడని.. అందువల్లే జట్టులో చోటు కల్పించామని వివరించాడు. అంతేకాదు, జట్టులో ఒక లెఫ్ట్ ఆర్మ్ సీమర్ ఉండాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావించినట్లు పేర్కొన్నాడు.

**అర్ష్‌దీప్‌కే అందరి మద్దతు..**

జట్టు నుంచి సిరాజ్‌ను తప్పించడాన్ని ఎవరూ విమర్శించడం లేదు. అందుకు కారణం.. ఇటీవల మ్యాచ్‌ల్లో అతని ప్రదర్శన. గత రెండు నెలలుగా దేశవాళీ క్రికెట్ ఆడుతున్న అర్ష్‌దీప్ ప్రతి మ్యాచ్‌లోనూ రాణిస్తున్నాడు. ఇప్పటివరకూ విజయ్ హజారే ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 20 వికెట్లు పడగొట్టాడు. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే అతనికి చోటు కల్పించారు. మొత్తంగా ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా ముగ్గురు పేసర్లతో వెళ్తోంది. వెన్నునొప్పి గాయం కారణంగా బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో ఆఖరి టెస్ట్ నుంచి వైదొలిగిన స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులో చేరాడు. అలాగే, వన్డే ప్రపంచ కప్ అనంతరం జట్టుకు దూరమైన మరో ద
భారత పేసర్ మహ్మద్ షమీ జట్టులో చోటు సంపాదించాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్సర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్.

# ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియాను ప్రకటించిన బీసీసీఐ... బుమ్రా ఫిట్, తిరిగొచ్చిన షమీ

**ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ**

**పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా మెగా ఈవెంట్**

**రోహిత్ శర్మ కెప్టెన్ గా టీమిండియా జట్టు ఎంపిక**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మెగా టోర్నమెంట్ లో ఆడే భారత జట్టును నేడు ఎంపిక చేశారు. నేడు ముంబయిలో 15 మందితో కూడిన టీమిండియా ఎంపికపై బీసీసీఐ ప్రకటన విడుదల చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా కెప్టెన్ గా రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ గా శుభ్ మాన్ గిల్ వ్యవహరిస్తారని ఆ ప్రకటనలో వెల్లడించింది. జస్ప్రీత్ బుమ్రా గాయం నయం కావడంతో అతడికి కూడా ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో స్థానం కల్పించారు. ఇక గాయాల కారణంగా సుదీర్ఘకాలంగా జట్టుకు దూరంగా ఉన్న స్టార్ పేసర్ మహ్మద్ షమీ, శ్రేయాస్ అయ్యర్ లకు కూడా చోటిచ్చారు.

**ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే టీమిండియా ఇదే...**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్ మాన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# జట్టులో 15 మందికే చోటివ్వగలం.. వంద మందికి కాదు: చీఫ్ సెలెక్టర్ అగార్కర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం బీసీసీఐ శనివారం(జనవరి 18) భారత జట్టును ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టులో దారుణంగా విఫలమవుతున్న కెప్టెన్ రోహిత్ శర్మ సహా విరాట్ కోహ్లీ, శుభమన్ గిల్‌లకు చోటు కల్పించిన సెలెక్టర్లు.. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ఓ క్రికెటర్‌ను అసలు పట్టించుకోనే లేదు. ఇదే విమర్శలకు తావిస్తోంది.

ఏడు ఇన్నింగ్స్‌లలో 752 పరుగులు7 ఇన్నింగ్స్‌లలో 752 పరుగులు.. బ్యాటింగ్ యావరేజ్ 752. వామ్మో... ఇలా కూడా ఆడొచ్చా అన్న రీతిలో భారత క్రికెటర్, విదర్భ కెప్టెన్ కరుణ్ నాయర్ ప్రదర్శన సాగుతోంది. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో ఈ టాలెంటెడ్ బ్యాటర్ దుమ్మురేపుతున్నాడు. అటు కెప్టెన్‌గా జట్టును నడిపించడంలోనూ.. ఇటు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ సెలక్టర్లకు సవాల్ విసురుతున్నాడు. ఔటవ్వడం అంటే.. అది సెంచరీ కొట్టాకే అన్నట్లుగా ఆడుతున్నాడు.

1128, 44ట, 163ట, 111ట, 112, 122ట, 88ట.. ఇవీ గత ఏడు ఇన్నింగ్స్‌లలో అతడు చేసిన స్కోర్లివి. చివరి ఏడు ఇన్నింగ్స్‌లలో ఒక్కసారి మాత్రమే ప్రత్యర్థి బౌలర్లు అతన్ని అవుట్ చేయగలిగారంటే.. తిరిగి జట్టులో చోటు సంపాదించాలనే అతని కసిని అర్థం చేసుకోవాలి. అయినప్పటికీ, సెలెక్టర్లు అతన్ని విస్మరించారు. దీనిపై విమర్శలొస్తుండటంతో భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ ఇచ్చారు.

%జట్టులో 15 మందికే చోటివ్వగలం అన్న ఒక్క మాటతో వస్తున్న విమర్శలకు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఫుల్ స్టాప్ పెట్టారు. ఒకవేళ జట్టులో 100 మందికి చోటిచ్చే అవకాశమే ఉంటే.. అతను తప్పక ఉండేవాడు అన్నట్లుగా మాట్లాడారు. దేశవాళీ క్రికెట్‌లో వ్యక్తిగత ప్రదర్శనలు కీలకమైనప్పటికీ, జట్టు కూర్పు సమతూకంగా ఉండాలని అన్నారు.

"752 బ్యాటింగ్ యావరేజ్ అనేది నమ్మశక్యం కానీ విషయం. కానీ, జట్టులో 15 మందికే చోటివ్వగలం.. కాబట్టి అందరిని సంతృప్తి పరచలేం. ఆటగాళ్ల గత అంతర్జాతీయ అనుభవం, వారి ప్రదర్శన సామర్థ్యంతో సహా పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని జట్టును ఎంపిక చేశాం.." అని అగార్కర్ వివరణ ఇచ్చారు. ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్సర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, అర్షదీప్ సింగ్.

# పూజా.. రెడ్ హాట్ ఆల్ఫా ఫీమేల్!

దక్షిణాది నుంచి పూర్తిగా నిష్క్రమించింది పూజా హెగ్డే. ఇక్కడ అవకాశాలు లేని సమయంలో హిందీ పరిశ్రమలో బిజీగా మారింది. తాజాగా రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం %-%దేవా%-% విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో షాహిద్ కపూర్ సరసన పూజా కథానాయికగా నటించింది. ఇంతకుముందు టీజర్ విడుదల చేయగా, అది గ్రిప్పింగ్ డ్రామాతో ఆకట్టుకుంది. ఇప్పుడు మేకర్స్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు. టీజర్, ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ట్రైలర్ లో షాహిద్ కపూర్ పోలీసు పాత్ర ఆకట్టుకుంది అతడి నటన కెరీర్ బెస్ట్ గా ఉంటుందని భరోసా లభించింది. ఇక ఈ చిత్రంలో కథానాయికగా నటించిన పూజా హెగ్డే .. షాహిద్‌తో అద్భుతమైన కెమిస్ట్రీని వర్కవుట్ చేయడం హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ గ్రిప్పింగ్ కాప్ డ్రామాలో షాహిద్‌ను ఇంతకు ముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో దర్శకుడు ఆవిష్కరించనున్నారు. ఈ కాప్ డ్రామాతో పూజా హెగ్డే చాలా కాలం తర్వాత హిందీ పరిశ్రమకు తిరిగి వస్తోంది. %-%దేవా%-% విజయంపై సర్వత్రా ఉత్కంఠగా వేచి చూస్తోంది. దేవా మేకర్స్ ఇప్పటికే విడుదల తేదీని ఖరారు చేశారు. దేవా 31 జనవరి 2025న థియేటర్లలోకి రానుంది. తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో పూజా ఎరుపు రంగు డేవిడ్ కోమా మినీ డ్రెస్‌లో కనిపించింది. సన్నని హాల్టర్-నెక్ పట్టీలు, ఆఫ్ షోల్డర్ , లాంగ్ స్లీవ్‌లు , కఫ్ జిప్‌లు అందాన్ని పెంచాయి. పూజా సింపుల్ గా అనవసర హంగామా లేకుండా కొన్ని ఆభరణాలను ధరించింది. తాజా ఈవెంట్లో పూజా హెగ్డే మాట్లాడుతూ- %--%మీరు ఆల్ఫా మగవాడిని చూశారు.. ఇప్పుడు ఆల్ఫా ఫిమేల్ రాక కోసం సమయం ఆసన్నమైంది%--% అని వ్యాఖ్యానించారు.



అవ్నీత్ కౌర్ లుక్స్ మిమ్మల్ని ఫ్యాషన్‌తో ప్రేమలో పడేలా చేస్తాయి





ఇన్‌స్టాగ్రామ్ మూమెంట్స్‌ను పెంచుతున్న భాగ్యశ్రీ బోర్స్ ఉష్ణోగ్రత

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com